Crime Mirror
QR Code

https://epaper.crimemirror.com/

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
20-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 126

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

## ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్

## అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు

- బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహాలక్ష్మీ పథకం కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
- మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే....అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం.

- మిగతా 2,వ పేజీలో



# ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

## సిఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు

## సుప్రీం తీర్పును తొలిసారిగా అమలు చేసిందే తెలంగాణ

## సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు.

- మిగతా 2,3వ పేజీలో

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం

తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం

సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ



# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

- గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు
- అసోంలో రూ. 10,601 కోట్లు పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్
- మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

మిగతా 2లో



# కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత

- ఎపి, తెలంగాణ పిటిషన్లపై సుప్రీం విచారణ
- రెండు వారాల్లో కౌంటర్ వేయాలని నోటీసులు

# పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

## బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): అట్టహాసంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన జరిగిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి స్పందించారు.

- మిగతా 2,వ పేజీలో

# వెనకకు వచ్చే ఆలోచనలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు..!

- కాంగ్రెస్ కండువా కప్పుకున్నారో ఏమో గానీ...
- బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటున్న ఎమ్మెల్యే గూడెం.!
- ప్రస్తుతం కేసు కోర్టు పరిశీలనలో ఉంది.
- తప్పుడు అఫిడవిట్ అని గుర్తిస్తే...? అప్పుడు ఎలా..?
- అనర్హత వేటు పడుతుందేమో అని భయపడుతున్నారా ..?
- ఎన్నికల్లో వారు మళ్లీ గెలుస్తారన్న గ్యారెంటీ లేదు..?



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో : 2023 ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లోకి జంప్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరిస్థితి గందరగోళంగా మారింది. సుప్రీంకోర్టు అక్షింతలు వేయడం.. నోటీసులు ఇవ్వడంతో... ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్న చందంగా

మిగతా 2లో

# వైకాపాకు మరో షాక్

## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా

## రాజీనామా పత్రం స్పీకర్‌కు అందచేత

## పార్టీకి కూడా రాజీనామా చేస్తానని ప్రకటన

అమరావతి, (క్రైమ్ మిర్రర్): వైసీపీ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా ఇప్పుడు అసెంబ్లీలో హాట్‌టాపిక్‌గా మారింది. వైసీపీకి రాజీనామా చేసిన మర్రి.. శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు. మర్రి రాజశేఖర్ పదవీకాలం 2029 వరకూ ఉంది. వైసీపీకి రాజీనామా చేసిన ఆయన త్వరలో తెలుగుదేశం గూటికి వెళ్లనున్నట్లు- తెలుస్తోంది. అయితే.. రాజీనామాకు సిద్ధమైన



మిగతా 2లో

# అబద్దాలతో నిండిన బడ్జెట్

## వాస్తవ విరుద్ధంగా కేటాయంపులు

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



# పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ. 3,04,965 కోట్లు- కాగా.. రెవెన్యూ వ్యయం రూ. 2,26,982 కోట్లు- ఉందన్నారు. ఇక, మూలధన వ్యయం రూ. 36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహలక్ష్మి పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ. 5,005 కోట్లు- ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.



అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2

ద్వారా హెచ్ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ. 5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం- నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ-లో ఏఐ సిటీ-, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ-, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ-, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ- రూ. 31,605 కోట్లు, వ్యవసాయశాఖ- రూ. 24,439 కోట్లు, విద్యాశాఖ- రూ. 23,108కోట్లు,మహిళా శిశుసంక్షేమశాకు రూ. 2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ- రూ. 1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ- రూ. 5,734కోట్లు,కార్మికశాఖకు రూ. 900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం- రూ. 17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి- రూ. 371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ- రూ. 3,591 కోట్లు, పరిశ్రమలశాఖ- రూ. 3,527 కోట్లు, ఐటీ- రంగం- రూ. 774 కోట్లు, విద్యుత్ రంగం- రూ. 21,221 కోట్లు, వైద్య రంగం- రూ. 12,393 కోట్లు,పురపాలక రంగం- రూ. 17,677 కోట్లు,నీటి పారుదలశాఖ- రూ. 23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ- రూ. 5,907 కోట్లు,పర్యాటక రంగం- రూ. 775 కోట్లు,క్రీడలు- రూ. 465 కోట్లు,అటవీ, పర్యావరణం- రూ. 1,023 కోట్లు, దేవాదాయశాఖ- రూ. 190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు- రూ. 56,084 కోట్లు, రైతు భరోసా- రూ. 18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ. 14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ. 12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ. 4,305 కోట్లు,గృహజ్యోతి- రూ. 2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ. 1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ- రూ. 1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ. 723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రూ. 600 కోట్లు,రాజీవ్ యువ వికాసం- రూ. 6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ. 100 కోట్లు కేటాయించారు.

# వెనకకు వచ్చే ఆలోచనలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు..!

మారింది ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి. అనర్హత వేటు పడుతుందేమో అని భయపడిపోతున్నారు. అంతా తూచ్.. మేము కాంగ్రెస్‌లో చేరలేదు... బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటూ ఒకరి తర్వాత మరొకరు ప్రకటనలు ఇస్తున్నారు. ఈ మధ్యన గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి.. ఏకంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేని అని.. తన పేరును కాంగ్రెస్ ఫ్లెక్సీలలో వేసుకుంటున్నారని కంప్లెయింట్ ఇచ్చారు. ఇప్పుడు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి... తాను కాంగ్రెస్‌లో చేరలేదని.. బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ... ఏకంగా సుప్రీంకోర్టుకే అఫిడవిట్ ఇచ్చారు. ఇలా... ఇంకెతమంది పీచేముడ్ అంటారో ఏమో మరి.మొత్తం 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిపై అనర్హత వేటు వేయాలని కేటీఆర్ సుప్రీంకోర్టులో కేసు వేశారు. ప్రస్తుతం కేసు కోర్టు పరిశీలనలో ఉంది. ఈనెల 25న విచారణకు రానుంది. దీనికి సంబంధించి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులకు ఒక్కొక్కరుగా సమాధానాలు ఇస్తున్నారు. సుప్రీంకోర్టు ఒకవేళ అనర్హత వేటు వేస్తే... ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు ఉపఎన్నికలు వస్తాయి. ఆ ఎన్నికల్లో వారు మళ్లీ గెలుస్తారన్న గ్యారెంటీ లేదు. అందుకే... ప్లేట్ ఫిరాయిస్తున్నట్టు ఉన్నారు. ఆ భయంతోనే.. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి.. సుప్రీం కోర్టుకు అఫిడవిట్ ఇచ్చినట్టు ఉన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరలేదని... బీఆర్ఎస్‌లోనే ఉన్నానని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కాంగ్రెస్‌లో చేరినట్టు తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని తెలిపారు. అది విన్న వారంతా.. అవునా... నిజమా.. అంటూ నోరెళ్లబెడుతున్నారు. ఎందుకంటే.. గూడెం మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం అందరికీ తెలుసు. రేవంత్‌రెడ్డితో కండువా కప్పించుకున్న వీడియో కూడా ఉంది. గాంధీ భవన్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు కూడా హాజరయ్యారు. అయినా... ఇంత పచ్చి అబద్ధం ఎలా చెప్పగలిగారు. అది కూడా కోర్టుకు. ఆయన ఇచ్చిన అఫిడవిట్‌ను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంటుందా...? ఒకవేళ తప్పుడు అఫిడవిట్ అని గుర్తిస్తే...? అప్పుడు ఎలా..? అది మరింత నేరం కాదా...? ఆ మాత్రం గూడెం మహిపాల్‌రెడ్డికి అర్థం కాలేదా...? ఏమో.. దీని పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాలి.గూడెం మహిపాల్‌రెడ్డి ఏ పరిస్థితిల్లో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారో ఏమో గానీ... ఆయన బీఆర్ఎస్‌కే మద్దతుగా ఉన్నారు. తన క్యాంపు కార్యాలయంలో కేసీఆర్ ఫొటో అలాగే ఉంచేశారు. దీని వల్ల కాంగ్రెస్‌లో వర్గపోరు జరిగింది. కాటా శ్రీనివాస్ వర్సెస్ గూడెం మహిపాల్‌రెడ్డి మధ్య ఇప్పటికీ వార్ నడుస్తూనే ఉంది. కేసీఆర్ ఫొటో ఎందుకు పెట్టుకున్నారని కాటా వర్గం ప్రశ్నిస్తే.. కేసీఆర్ వల్లే ఎదిగా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నా... కనుక బరాబర్ పెట్టుకుంటా... అంటూ కుండ బద్దలు కొట్టినట్టు చెప్పారు గూడెం. ఈ పంచాయతీపై పార్టీ విచారణ కూడా జరుపుతోంది. ఇంత జరిగాక... తాను కాంగ్రెస్‌లో చేరలేదని.. బీఆర్ఎస్‌లోనే ఉన్నానని ఆయన చెప్పడం ఎంతవరకు కరెక్ట్..? కాంగ్రెస్‌లో ఉండలేను అనుకుంటే.. మళ్లీ బీఆర్ఎస్ కండువా కప్పుకుంటే సరి.

# అబద్ధాలతో నిండిన బడ్జెట్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేసేలా కాకుండా, పూర్తిగా అబద్దాలతో నిండిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రసంగాన్ని విమర్శిస్తూ, అది బడ్జెట్ ప్రసంగంలా కాకుండా రాజకీయ ప్రసంగంలా మారిపోయిందని అన్నారు. హరీష్ రావు ప్రకారం, బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా, వడ్డీ లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటు-లో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్న విమర్శను ఖండించిన హరీష్ రావు, తమ హయాంలో 20 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇది ప్రభుత్వ రికార్డుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. హరీష్ రావు మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో మహిళలకు రూ. 2,500 ఇవ్వబోతున్నామని చెప్పినా, అసలు దీనిపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు. అంతేగాక, ఈ బడ్జెట్‌లో అందాల పోటీ-ల కోసం రూ. 250 కోట్లు- కేటాయించారని ఎద్దేవా చేశారు. పింఛన్లను రూ. 4,000 చేయలేదని, అలాగే లక్ష మంది లబ్ధిదారులను తొలగించారని హరీష్ రావు ఆరోపించారు. అదేవిధంగా, ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశామని చెప్పినా, వాస్తవానికి ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు.హరీష్ రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోయిందని, ప్రభుత్వం దివాళా తీసినట్టు-గా ఉందని విమర్శించారు.

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ. 3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ. 16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ. 3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు.

# ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం



పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టీ- పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం.బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్లు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాడా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చిపోతమా.. ఓయూ కి

వీసీ ఇచ్చినా.. బాసర ఐఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ నీ వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్ళను పక్కన పెట్టీ కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం..ఇవాల్టి తో ఐపోలేదు. నేను ఉన్నంత వరకు మీ వాడే కుర్చీలో ఉన్నాడు అనుకోండి.. నాకు పేరు తప్పా.. ఇంకేం ఆలోచన లేదు.. చిలక్కి చెప్పినట్టు- చెప్పినా.. చింత స్వామి నాకు కాలేజి నుండి తెలుసు.. ఆవేశం తగ్గించి..ఆలోచన పెంచుకోండి. బుడగ జంగాలు ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది.. కొంత ఆలస్యం అవ్వచ్చు..ఓపిక గా ఉండండి.. మీరు ఎవ్వరితో కొట్లాడకండి.. మీకేం కావాలో చేయాలో చేయడానికి మేము ఉన్నాం. ఇకపై వరుసగా నోటిఫికేషన్ లు.. పిల్లల్ని చదివించండి.. రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి.. మీరు ధర్మ యుద్ధం సభ పెట్టినప్పుడు నేను అండగా ఉన్న.. మీరు కూడా అండగా ఉండండి.. అభినందన కంటే గాంధీ కుటు-ంబానికి ఏం కావాలి అని ఉండదు' అని సీఎం రేవంత్ అన్నారు.

# పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. పదేళ్లపాటు- భారాస రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అగాథంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపై నుంచి పొయ్యిలోకి పడేసినట్టు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినప్పుడు తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. 15 నెలలు పాలించిన తర్వాత కూడా ఆరు గ్యారంటీ-లు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది.

## కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీ-సులు జారీ చేసింది.

# వైకాపాకు మరో షాక్

(మొదటి పేజీ తరువాయి)

రాజశేఖర్‌ను బుజ్జగించేందుకు ప్రయత్నించారు వైసీపీ నేతలు. రాజీనామాను ఉపసంహరించుకోవాలని ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ కోరారు. అయితే తాను నిర్ణయం తీసేసుకున్నట్లు తేల్చిచెప్పేశారు రాజశేఖర్. వైసీపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు- తెలిపారు. చిలకలూరిపేట ఇన్‌చార్జిగా విడదల రజనీని నియమించడం పట్ల మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. రజనీని వైసీపీ ఇన్‌చార్జిగా నియమించిన నాటి నుంచి వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి, అయోధ్యరామిరెడ్డి బుజ్జగించినప్పటికి ఆయన అసంతృప్తిలోనే ఉన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఘోరంగా ఓడిపోయిన రజనీని మరల చిలకలూరిపేట ఇన్‌చార్జిగా ఎలా నియమిస్తారని రాజశేఖర్ ప్రశ్నించారు. చివరకు వైసీపీకి గుడ్‌బై చెప్పేయాలని నిర్ణయించుకున్న ఆయన.. రాజీనామా పత్రాన్ని మండలి చైర్మన్‌కు అందజేశారు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామా చేస్తున్నారని తెలిసిన వెంటనే లాబీలో ఆయనతో మాట్లాడేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు. రాజీనామా చేయాలని నిర్ణయం తీసేసుకున్నట్లు- వారికి తేల్చి చెప్పేశారు రాజశేఖర్. ఇప్పటి వరకూ నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. పోతుల సునీత, బల్లి కళ్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళ వెంకటరమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేశారు. మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైసీపీ అసంతృప్త ఎమ్మెల్సీల సంఖ్య ఐదుకు చేరింది. అయితే మర్రి రాజశేఖర్ బాటలో మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు ఉన్నట్లు- తెలుస్తోంది. శాసనమండలి లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రస్తుతానికి ఎమ్మెల్సీగా రాజీనామా చేసినట్లు తెలిపారు. వెంటనే ఆమోదించాలని కూడా చైర్మన్‌ను కోరానన్నారు. ఇప్పుడు చిలకలూరిపేట వెళ్లి వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్లు- చెప్పారు. కార్యకర్తలతో మాట్లాడాక భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఆ తర్వాత రాజీనామాకు గల కారణాలపై అన్ని విషయాలు వెల్లడిస్తానని మర్రి రాజశేఖర్ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే వైసీపీకి రాజీనామా చేసిన ముగ్గురు ఎమ్మెల్సీలు.. చైర్మన్‌ను కలిసి రాజీనామాలను ఆమోదించాలని డిమాండ్ చేశారు. బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, జయమంగళం వెంకట రమణ వైసీపీకి గుడ్‌బై చెప్పేయగా.. ఇంతవరకు వారి రాజీనామాను చైర్మన్ ఆమోదించలేదు. దీనిపై స్పందించిన చైర్మన్ త్వరలోనే పరిశీలిస్తామ

ని చెప్పారు. తమ రాజీనామాలను ఆమోదించాల్సిందేనని ఎమ్మెల్సీలు పట్టుబట్టారు.

## హైకోర్టులో సీఎం రేవంత్, కెటిఆర్‌లకు ఊరట

### ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు. ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివేతతో, 2020లో నమోదైన వివాదం ముగిసినట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ కేసులో సరైన ఆధారాలు లేవని, రాజకీయ కోణంలో దీనిని చూచితే సబబుగా ఉండదని కేటీ-ఆర్ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు. హైకోర్టు విచారణ సందర్భంగా, ఇరువురి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. కేసు నమోదైన తరహా, అందులో పేర్కొన్న సెక్షన్లను సమీక్షించిన తర్వాత, ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు తేల్చింది. దీంతో, సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

## సాగర్ డ్యామ్ సమీపంలో మంటలు

**నాగార్జునసాగర్,(క్రైమ్ మిర్రర్):** నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ ప్రధాన డ్యామ్‌ను ఆనుకొని ఉన్న ఎర్త్ డ్యామ్ దిగువ భాగంలో ఎండు గడ్డికి మంటలు అంటుకున్నాయి. వేసవికాలం కావడంతో డ్యామ్ పరిసరాల్లో గడ్డి ఎండిపోయి ఉంది. దాంతో మంటలు ఒక్కసారిగా ఎగసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక, డ్యామ్ సిబ్బంది దాదాపు 3 గంటలపాటు- శ్రమించి మంటలను ఆర్పివేశారు. దాదాపు అర కిలోమీటరు మేరకు మంటలు వ్యాపించి గడ్డి దగ్ధమైంది. వీధి లైట్లు- ఆన్ చేయడంతో నిప్పురవ్వతో మొదలైన మంటలు వ్యాపించాయా? లేక ప్రధాన విద్యుత్ ఉత్పత్తి కేంద్రం సమీపంలో ఉండటంతో తీగల ద్వారా మంటలు వ్యాపించాయా? అని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మంటలు వ్యాపించిన ప్రాంతానికి కొద్ది దూరంలోనే ప్రధాన విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కూడా ఉంది. ఈ మంటలు అక్కడివరకు వ్యాపించక పోవడంతో పెను ప్రమాదం తప్పిందని అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## పేదలవి కాదు..పెద్దల ఇళ్లు కూల్చండి

### హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దల భవనాలను కూల్చినప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని పేర్కొంది. మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీ-సులపై హైకోర్టులో పిటిషన్ చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం.. దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచి విషయమే అయినా చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపింది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది.

## హెచ్‌సీఏకి చెందిన రూ. 51 లక్షల ఆస్తుల అటాచ్

### నిధుల గోల్‌మాల్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిధుల గోల్‌మాల్ కేసుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ అసోసియేషన్ నిధుల గోల్‌మాల్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బుధవారం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా హెచ్‌సీఏకి చెందిన రూ. 51 లక్షల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. హెచ్‌సీఏ నిధులతో ప్రైవేట్ ఆస్తులు కొనుగోలు చేసినట్లు- తమ దర్యాప్తులో ఈడీ గుర్తించింది. అలాగే అనుమతులు లేకుండా పరికరాలను సైతం కొనుగోలు చేసినట్లు- వెల్లడైంది.అదే విధంగా క్రికెట్ బంతులు, జిమ్ పరికరాలతోపాటు- బకెట్, కుర్చీల కొనుగోలులో సైతం నిధుల దుర్వినియోగం అయినట్లు- ఈడీ గుర్తించింది. ఇక కాంట్రాక్టుల పేరుతో క్విడ్ ప్రో కో జరిగినట్లు- ఈడీ అభియోగం నమోదు చేసింది. ఆ క్రమంలో హెచ్‌సిఏ మాజీ -టె-జరర్ సురేందర్ అగర్వాల్‌పై ఈడీ అభియోగం నమోదు చేసింది. అందులోభాగంగా క్రికెట్ బాల్స్, బకెట్, చైర్స్, జిమ్ ఎక్విప్‌మెంట్ పేరుతో హెచ్‌సీఏ సబ్ కాంట్రాక్టులు ఇచ్చినట్లు- దర్యాప్తులో వెల్లడైంది. అయితే ఆయా కాంట్రాక్టుల అప్పగించడంతో సురేందర్ అగర్వాల్‌కు క్విడ్ ప్రో కో కింద మూడు కంపెనీలు రూ. 90 లక్షల మేర నగదు చెల్లించినట్లు- ఈడీ గుర్తించింది. ఇక సురేంద్ర అగర్వాల్‌తోపాటు- అతని కుటు-ంబ సభ్యుల బ్యాంకు ఖాతాలలో రూ. 90 లక్షలకు పైగా నగదు ఉన్నట్లు- ఈడీ ఉన్నతాధికారులు గుర్తించారు. అంటే హెచ్‌సీఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ అగర్వాల్ భార్య, కుమారుడు, కోడలు అకౌంట్లకు ఈ నగదు బదిలీ చేసినట్లు- ఈడీ దర్యాప్తులో గుర్తించారు. అలాగే సురేందర్ అగర్వాల్ భార్యకు చెందిన కేబీ జ్యువెలర్స్ ఖాతాకు ఈ నగదు చెల్లించినట్లు- రుజువైంది. దీంతో రూ. 90 లక్షలలో రూ. 51.29 లక్షల ఆస్తులను ఈడీ బుధవారం అటాచ్ చేసినట్లు- అయింది.

## రాచకొండ పోలీసుల భారీ ఆపరేషన్

### చిన్ని పిల్లల విక్రయ ముఠా అరెస్ట్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** చిన్నపిల్లల విక్రయాలకు సంబంధించి భారీ అంతరాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. అంతేకాకుండా, దత్తత తీసుకున్న 18 మంది పిల్లలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా పిల్లల అక్రమ విక్రయాల్లో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల అనుసంధానంలో ముఠాలో ప్రధానంగా అమూల్య అనే మహిళ కీలకంగా వ్యవహరించినట్లు- నిర్ధారణ అయ్యింది. ఈ ముఠా 10 మంది చిన్నారులను అక్రమంగా విక్రయించింది. ఇంకా, అమూల్యతో పాటు- దీప్తి అనే మహిళ కలిసి మరో 8 మందిని అమ్మినట్లు- పోలీసులు గుర్తించారు. మగ శిశువులను ...4లక్షలు,- ...6లక్షల మధ్య అమ్మకాలు జరిపారు.ఇప్పటివరకు 25 మంది శిశువుల అమ్మకాలు జరిగాయి. ఇందులో 16 మందిని ఇప్పటికే రెస్క్యూ చేయగా, ఇంకా 9 మంది చిన్నారులను కాపాడాల్సి ఉంది. ముఠాలో కీలక నిందితురాలిగా అమూల్య పేరు నిలిచింది. ఆమె అసలు ఆశా వర్కర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం ఆజంపురా యూపిహెచ్సీలో విధులు నిర్వహిస్తోంది. ఈ చిన్నారుల దత్తత లీగల్ ప్రాసెస్ ద్వారా జరగలేదు. చట్ట విరుద్ధంగా అక్రమ లావాదేవీల ద్వారా పిల్లలను విక్రయించారని పోలీసులు తెలిపారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం, దత్తత పక్రియ ఆన్‌లైన్లో నమోదు చేసి, ప్రభుత్వ అనుమతితో మాత్రమే జరగాలి. కానీ, ఈ ముఠా ఆ విధంగా కాకుండా అక్రమ మార్గాల్లో చిన్నారుల విక్రయాలను కొనసాగించింది. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి చిన్నారులను సేకరించారు. తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విక్రయించారు. ఈ కేసుపై పోలీసులు ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చిన్నారుల అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

### 2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం

### తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం

### సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కితో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కి అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటు-వంటి కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు- ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటు-తో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెక్ డోనాల్డ్ సీఈవోతో పాటు- గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అసమర్థతతో రైతులకు ఇబ్బందులు

### రేవంత్ కళ్లు తెపిరిపించేందుకు ఎండిపోయిన వరితో వచ్చాం : కేటీఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలనతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. గోదావరి, కృష్ణ నదిలో నీళ్ళు సక్రమంగా వాడుకోలేక పంటలు ఎండబెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం, రేవంత్ రెడ్డి కళ్ళు తెరిపించేందుకు ఎండిపోయిన వరితో నిరసన తెలుపుతున్నామన్నారు. సకాలంలో వర్షాలు పడ్డాయని.. కానీ ప్రాజెక్టుల్లో నీళ్లు నింపలేదని విమర్శించారు. మేడిగడ్డ ఎండబెట్టి సిగ్గులేకుండా ఇసుక అమ్మకాలు చేస్తోందని ఫైర్ అయ్యారు. 36 శాతం కృష్ణ జాలలు వాడుకోంది గత బీఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పుకొచ్చారు. కిందకి నీళ్లు వదిలి చంద్రబాబు మీద ప్రేమతో ఇక్కడ పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. వరి చెళ్ళలో మేకలు గొర్రెలు మేస్తున్నాయన్నారు. దేవాదుల పంపులు ఆరు కోట్లు ఇస్తే నీళ్ళు వదిలే అవకాశం ఉండేదన్నారు. కానీ అందులో కమిషన్ రాదు కాబట్టి అవి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతోందని వ్యాఖ్యలు చేశారు. కాలం తెచ్చిన కరువు కాదు ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. ఎక్కడెక్కడ లక్షల పంటలు ఎండిపోయాయో ఆ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చెరువులు నింపలేని తెలివి తక్కువతనం, పాడైన బ్యారేజ్ రిపేర్ చేయకుండా తెలివి తక్కువతనంతో ప్రభుత్వం సిగ్గులేని చర్యలకు పాల్పడుతోందన్నారు. పంటలు ఎండిపోయిన ప్రాంతాల్లో తాము పర్యటిస్తామన్నారు. ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## గ్రామీణ రోడ్లకు టోల్‌చార్జీలు..?

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైవేలపై ప్రయాణించేటప్పుడు వసూలు చేసే టోల్ ఛార్జీని.. ఇక నుంచి గ్రామీణ ప్రాంతాల్లో కూడా వసూలు చేసే అవకాశం ఉంది. ఎందుకంటే.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. రాష్ట్రంలోని రహదారులను హైబ్రిడ్ అన్యూటీ మోడల్ ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ మోడల్లో 40 శాతం ప్రభుత్వ నిధులతో, 60 శాతం ప్రైవేట్ డెవలపర్ల పెట్టుబడితో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. హైబ్రిడ్ అన్యూటీ మోడల్‌లో 2028 వరకు 17 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులను సుమారు రూ. 28 వేల కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 769.35 కిలోమీటర్ల పొడవు కలిగిన రహదారుల నిర్మాణానికి రూ. 3,725.22 కోట్ల మేర పరిపాలనా అనుమతులు జారీ చేసింది. వీటిలో 55 కి.మీ. పొడవు కలిగిన రహదారులు, 9 వంతెనల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని తెలిపారు.

# బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

### పొంతన లేని కేటాయింపులతో గారడీ

### .6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం

### కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్ధమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అదికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు- తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు- బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ- ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు-. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్దుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హమిల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదన్నారు.

## ఎడిటోరియల్

# ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

ఉత్తర తెలంగాణలో మళ్లీ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. గత రెండుమూడు రోజులులుగా ఎండవేడిమికి తోడు ఉక్కపోతలు మొదలయ్యాయి. ఇన్నాళ్లు చలితో వణికిపోయిన ప్రజలు తాజాగా ముదురుతున్న ఎండలు చెమటలు పట్టిస్తున్నాయి. జిల్లాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లోనే జనాలు రోడ్లపైకి వస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండతీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు బయటకు రావడంలేదు. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. దీంతో తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి నెలకొంది. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో ఉక్కపోత ఎక్కువైంది. మధ్యాహ్నం సమయంలో ఇళ్లల్లో ఉండడమే కష్టమవుతోంది. ఎప్పుడూ ఏప్రిల్ నెలలో ఎండల తీవ్రత పెరిగేది. కానీ ఈసారి ముందుగానే ఎండలు మొదలయ్యాయి. ఉత్తర తెలంగాణలో నిజామబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎండల తీవ్రత అప్పుడే పెరిగింది. గరిష్ఠం 38 డిగ్రీలుగా నమోదు అవుతోంది. ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదైతే రాబోయే ఏప్రిల్, మేలో పరిస్థితులు ఎలా ఉంటాయోనని జనం బెంబేలెత్తి పోతున్నారు. వేసవి సీజన్ ప్రారంభం కావడంతో వ్యాపారాలు ఊపందుకుంటున్నాయి. ఇప్పటికే శీతల పానియాల కేంద్రాలు



సిద్ధమవుతుండడంతో కూలర్‌ల తయారీలో వ్యాపారులు నిమగ్నమయ్యారు. ఎండల తీవ్రతకు ముందే ముందస్తుగా కూలర్లను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. సీజన్ ఊపందుకుంటే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ముఖ్య వ్యాపార కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వేసవి సీజన్‌లో జ్యూస్ వ్యాపారం పెరిగింది. ఎండలు మండుతుండడంతో.. ద్రాక్ష, పైనాఫిల్, అరటి, బత్తాయి, సపోట, పుచ్చకాయ,నిమ్మ, ఆపిల్ పండ్లకు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. చెరకు, లస్సీ, మజ్జిగ, మామిడి, మిక్స్‌డ్ ఫ్రూట్స్ లాంటి పలు రకాల పానీయాల జ్యూస్ సెంటర్లలో లభిస్తున్నాయి.

# సమస్యలపై స్పష్టత లేని విపక్షాలు !



పార్లమెంట్ సమావేశాల్లో ప్రజలకు సంబంధించిన అంశాలపై చర్చ సాగడం లేదు. ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఘోరంగా విఫలం అవుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చకు తేవడం లో ఆ పార్టీ గత కొంత కాలంగా పార్లమెంటులో విఫలం అవుతోంది. ఎంతసేపు కేవలం బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందే తప్ప..సమస్యలను ఆధారంగా చేసుకుని బిజెపిని విమర్శలు చేయడం లేదు. పార్లమెంట్ ఇప్పుడు కాంగ్రెస్, బిజెపిల మధ్య వ్యక్తిగత ఎజెండాగా మారింది. మిగతా విపక్షాలు కూడా అలాగే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో గతంలో చక్కటి చర్చ జరిగేది. ప్రభుత్వం కూడా చర్చలకు అవకాశం ఇచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. సాదాసీదాగా పార్లమెంట్ సమావేశాలు సాగుతు న్నాయి. ఏ పార్టీ ఎజెండా దానికి ఉంది. దాని ప్రాకరమే సాగుతున్నారు. డిఎంకె హిందీవ్యతిరేకత, డీలిమిటేషన్‌పై పోరాడుతోంది. ఆ అంశాలను ప్రస్తావించి హడావిడి చేసింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఈ పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవలం ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ పోతున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించు కోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. యోడీ తీసుకుంటున్న నిర్ణయాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బ తీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు జిఎస్‌టి వల్ల కలిగిన విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోలేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. పండించిన పంటలను అమ్ముకునే పరిస్థితి లేదు. బలమైన మార్కెటింగ్ వ్యవస్థ లేకుండా పోయింది. ఇందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పత్తి, మిర్చి, పసుపు,వరి పండించిన రైతులే నిదర్శనం. వ్యయసాయానుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి ఉంటే నిరుద్యోగాన్ని తగ్గించుకునే అవకాశం ఉంది. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టడం తప్ప క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. పాలనలో కొత్త ఒరవడి తీసుకుని వచ్చి,ప్రజలకు ఆసరాగా అండగా, దేశానికి మంచి చేసేలా చేస్తారని మోడీని నమ్మిన ప్రజలు ఇప్పుడు చేష్టలు ఉడిగి చూస్తున్నారు. దీనిపై బిజెపి పెద్దలు ఆత్మవిమర్శ

చేసుకుంటే పార్టీకి, దేశానికి మంచిది. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి కారణంగా మొన్నటి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీసిందని చాలా మంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. స్వతంత్ర సంస్థల నోరుకట్టేసి, ప్రభుత్వ సంస్థల నివేదికలను దాచేసి, ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారనుకోవడం అవివేకం. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. నిజంగానే ఇదే సాకారం కావాలంటే స్వయం ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. పంటల కొనుగోలుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పడాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. చైనా ఈ రకమైన విజయాలతోనే ఆర్థికంగా విజయం సాధించిందని వేరుగా చెప్పనక్కరలేదు.

(ఆధ్యాత్మిక చింతన)

# ప్రేమ మధురమైన అనుభూతి!

భగవద్గీతలోని 'భక్తియోగం' భక్తి తత్వాన్నీ, లక్షణాల్నీ భాగవతం విపులంగా తెలిపింది. శ్రీమద్భాగవతం భగవద్భక్తుల లక్షణాలను, భక్తి స్వరూపాన్నీ సవిస్తరంగా ఆవిష్కరించింది. మానవునికి క్రోధం, శోకం లాంటి ఎన్నెన్నో అనుభూతులు ఉన్నా ప్రేమ లాంటి మధురమైన అనుభూతి మరేదీ లేదు! ప్రేమ పొందడం కన్నా ప్రేమించడం ఇంకా మధురం. మానవునికి స్వతహాగా ప్రేమించే లక్షణం ఉన్నా... ఆ ప్రేమ ఒక వ్యక్తికో, ఒక వస్తువుకో మాత్రమే పరిమితమవుతుంది. అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తూ, స్వార్థభావంతో కలుషితమౌతూ, విచ్ఛిన్నమైపోతూ ఉంటుంది. దీనినుంచి బయటపడి ప్రేమతత్వాన్ని అలవర్చుకుంటే భగవంతుడు వశమవుతాడని పురాణాలు చెబుతున్నాయి. భగవంతుడు ఎల్లవేళలా తనయందు భక్తి ఉండాలని కోరుకుంటాడు. భక్తితో తనను శరుణు వేడుకున్న వారికి అండగా ఉంటానని చెబుతాడు. మన పురాణాలు, ఉపనిశత్తులు, అన్నీ ఇదే చెబుతున్నాయి. పురాణాలు, ఇతిహాసాల్లో ప్రహ్లాదాదులంతా ఇలాగే భక్తిని చాటారు. భగవంతుడు వారికి అండగా నిలిచాడు. అంటే భక్తికి భగవంతుడు వశమవుతాడన్నది సత్యం. ప్రతిఫలాపేక్ష లేకుండా తనను కొలువుమని గీతాచార్యుడు చెప్పాడు. ఆధునిక కాలంలోనూ ఇదే పద్ధి కొనసాగుతోంది. గుడికి వెళ్లడం భక్తితో చేయాలని అంటారు. భగవంతుని మీద పరిపూర్ణమయైన ప్రేమ కలిగి ఉండడమే భక్తి. అది అమృతానంద స్వరూపం. త్యాగరూపమైనది అయి ఏ కోర్కెలూ లేని స్థితిలో ఉండాలి. అదే మోక్ష అని నారద భక్తి సూత్రాలు చెబుతున్నాయి. నిష్కామంగా ప్రేమించడాన్ని సాధన చెయ్యాలి. ఈ జగత్తులో భగవంతుడు సర్వవ్యాప్తి. సమష్టి రూపమైన భగవంతుని పట్ల... సాధకులు చేసే 'నిష్కామప్రేమ' అనే ఈ

ఉపాసనాక్రమానికి కూడా 'భక్తి' అనేదే వ్యవహార నామం. భక్తి సార్వజనీనం, భేదరహితం కావడంవల్ల నిజమైన భక్తిలో లోపాలు ఉండవు. అనంతమైన భగవత్తత్వానికి అనంతమైన కళ్యాణ గుణాలు, రూపాలు, నామాలు ఉన్నాయి! వాటిలో రాముడు, కృష్ణుడు, శివుడు, లలిత తదితర సంపూర్ణ దేవతామూర్తుల్ని ఉపాసనా సౌలభ్యం కోసం వేద, పురాణాలు మనకు అందించాయి. భక్తులు తమకు ఇష్టమైన ఒక దేవతా మూర్తిని స్వీకరించి, సమస్త దేవతలనూ, సమస్త జగత్తునూ ఆ మూర్తిలోనే ఉన్నట్టు భావించి, పరదేవతగా

ఉపాసించడం ద్వారా భక్తిని కలిగి ఉండాలి. మనసు మరే ఇతర విషయాల మీద, ఇతర దేవతా రూపాల మీద కాకుండా... ఆ ఇష్టదేవతామూర్తి పైనే నిరంతరం లగ్నం కావాలి. ఇందులో ఏ




దేవుడు గొప్ప అన్నది లేదు. అంతా సమానమే. అంతేకాని విష్ణువు, శివుడు వేరని మాత్రం కాదు. ఒకే భగవంతుడు అనేక విభూతులలో, అనేక కార్యాలు చేస్తూ, వేర్వేరు పేర్లతో, వేర్వేరు రూపాలతో, వేర్వేరు తత్వాలుగా కనిపిస్తాడు. మనం ఏ రూపంలో భక్తితో కొలిస్తే భగవంతుడు ఆ రూపంలో మనకు సాక్షాత్కరిస్తాడు.

# ఉనికిని కోల్పోతున్న బిఎస్పీ

## ఆత్మపరిశీలనచేసుకోని మాయావతి

## బిజెపిలో బిసిలకు పెరుగుతున్న ఆదరణ

ఒకప్పుడు యూపీ రాజకీయాలను శాసించిన బీఎస్పీ నామావశిష్టంగా మారిపోవడం విషాదం. బడుగు వర్గాలకు అండగా నిలిచిన పార్టీ మట్టి కరచి పోవడం దేశంలో బడుగులకు గొడుగు లేకుండా పోయింది. దీనికితోడు మాయావతి నాయకత్వం కూడా ప్రభావవంతంగా లేదు. ఇలాంటి సందర్భంలో ఇప్పుడు అన్ని పార్టీలు బిసి జపం చేస్తున్నాయి. ఒకప్పుడు యూపిని ఏలడంతో పాటు, బడుగులకు ఆశాజ్యోతిగా ఉన్న బిఎస్పీ ఇప్పుడు ఉనికి కోల్పోవడం చూస్తుంటే..బడుగులకు కూడా ఆశలు సన్నగిల్లాయా అన్న అనుమానాలు వస్తున్నారు. అంతేగగాకుండా యూపిలో అధికార పీఠానికి దూరంగానే మిగిలిపోయింది. సంక్లిష్ట కుల, ప్రాంత సమీకరణలతో బహుముఖ పోటీ ఉండే యూపీ లాంటి రాష్ట్రం కేవలం బీజేపీ, ఎస్పీల ద్విముఖ పోరుగా మారిపోవడం గమనించాలి. ఈ పోరుతో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)తో పాటు కాంగ్రెస్ కూడా నలిగిపోయింది. దశాబ్దాలుగా లేని విధంగా యూపీలో అధికార పక్షాన్నే రెండోసారీ పీఠమెక్కించాయి. గతంలో బిజెపి మద్దతుతో లేదా ఎస్పీ మద్దతుతో అధికారం నడిపిన మాయావతి ఎందుకనో నిస్తేజంగగా మారారు. తాజా రాజకీయాల్లో నామమాత్ర పాత్రకే పరిమితం అయ్యారు. బిఎస్పీ తన పూర్వ ప్రాభవాన్ని పూర్తిగా కోల్పోయింది. ఓటు బ్యాంకును కూడా కోల్పోవడం

మాయావతి నాయకత్వ వైఫల్యం తప్ప మరోటి కాదు. కాన్షీరామ్ లాంటి బలమైన నేత ఇప్పుడు బిఎస్పీకి రావాలి. బడుగు బలహీనవర్గాలకు అండగా ఉన్నారన్న ప్రభావం చూపాలి. ధరల పెరుగుదల, ఉపాధి లేమి, రైతు ఉద్యమాలు, మధ్యతరగతి కష్టాలు, అధికారపక్షానికి సాధారణంగా ఎదురయ్యే వ్యతిరేకత లాంటివేవీ బీజేపీ గెలుపును ఆపలేక పోయాయి. భావోద్వేగాలను ప్రేరేపించే అంశాలే ఎన్నికల్లో ప్రతిఫలిస్తున్నాయి. నిజానికి బిఎస్పీ, కాంగ్రెస్ పార్టీల్లోనే బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట దక్కుతుంది. అలాంటిది ఈ రెండు పార్టీలు ఈ ఎన్నికలతో తమ మూలాలను కోల్పోయాయి. బీజేపీ, మోదీ ప్రభంజనాలకు ఇప్పటికైతే తిరుగులేదనే భావనను కలిగించాయి .విభిన్న సమీకరణాల ఎన్నికల రాజకీయాల నిర్వహణలో ప్రస్తుతం దేశంలో



మరే పార్టీ దానికి పోటీలో లేవని నిరూపితం అయ్యింది. దీనికితోడు బిజెపిలో ఇప్పుడు బిసిలు,ఎస్సీలకుకూడా తగు ప్రాధాన్యత దక్కుతోంది. కులాల గురించి పోరాడుతున్న వారు సైతం బిజెపి గొడుగుకిందకు చేరుతున్నారు. ఈ ఫలితాలతో బిఎస్పీ ఆత్మపరిశీలన చేసుకోవాలి. నిజానికి బిఎస్పీలో కూడా మాయావతి తిరుగేలని నియంతలా వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ రకంగా చెప్పాలంటే బిఎస్పీ, కాంగ్రెస్ ఓటు బ్యాంక్ బిజెపికి మళ్లుతోందని గుర్తించాలి. అదే సందర్భంలో పర్మినెంట్ ఓటు బ్యాంక్ కూడా ఇక ఉండబోదన్న సంకేతాలను గుర్తించాలి. కొత్త ఓటర్ల రాక,యువత ఆలోచనలు మారడం లాంటివి కూడా సంప్రదాయ ఓటుబ్యాంక్‌ను దెబ్బతీస్తున్నాయి. మోదీ పాపులారిటీకి యువత ఆకర్శితులు అవుతున్నారు. ఒక రకంగా ఇది కాంగ్రెస్‌కు,బిఎస్పీలకు మేలుకొలుపు లాంటిది. ఇప్పటికైనా నాయకత్వ లోపాలను సరిదిద్దుకోకపోతే కాంగ్రెస్‌కు భవిష్యత్తు కష్టమే. ఒక్క కాంగ్రెస్‌కే కాదు... ఇతర ప్రతిపక్షాలకూ తాజా రాకీయపరినామాలు పాఠం నేర్పాయి.

# నగరంలో ఇఫ్తార్ విందుకు హాజరైన మంత్రి పొంగులేటి

క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి : ఖమ్మం నగరంలోని ఖిల్లా బజార్ లో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుడు జిలానీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇఫ్తార్ విందును ప్రారంభించి ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మంత్రిని ముస్లిం మర్యాదలతో ఘనంగా సత్కరించారు.



**ఎస్సీ ఎస్టీ బిసి బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉంది - మాజీ మంత్రి కొప్పుల**

జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): నమ్మి ఓటు వేసినందుకు రాష్ట్ర ప్రజలను వంచించింది ఈ కాంగ్రెస్ పార్టీ ఈ బడ్జెట్ తో దళిత బంధు రాంరాం ఈ బడ్జెట్ తో కాంగ్రెస్ పార్టీ అసలు రంగు బయటపడింది - మాజీ మంత్రి కొప్పులలి ఇవాళ శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎస్సీ ఎస్టీ బిసి బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఆరు గ్యారెంటీల ఊసే లేదని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డాడు. ఈరోజు బడ్జెట్ పై ఓ ప్రకటన విడుదల చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది.ఎస్సీ ఎస్టీ బిసి బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇచ్చిన దళిత బంధు కు బదులుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద 12 లక్షలు ఇస్తామన్నారు.. కానీ ఎలాంటి ఊసే లేదు..

**అంటే దళిత బంధు కు రాం రాం చెప్పేసినట్లేనా అని ప్రశ్నించారు..!**

కాంగ్రెస్ పార్టీ అంటేనే దళితులను నమ్మించి వెన్నుపోటు పొడిచే పార్టీ అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రస్తావనే లేదు..!

నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని మోసం చేసిన బడ్జెట్ ఇది. గత పదేండ్ల ప్రగతి కి గండి పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. రేవంత్ రెడ్డి చేతకాని పాలనాకు నిలువుటద్దం ఈ బడ్జెట్. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న తులం బంగారం, మహాలక్ష్మి, పెన్షన్ల లకు దిక్కు లేదు.

అంతే కాకుండా ఈ ప్రభుత్వం యాదవ సోదరులకు గొర్రెలు ఇస్తామని నమ్మబలికి వారి ప్రస్తావనే లేదు. ఆ పథకం ఊసే లేదు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకులాల్లో 80 మందికి పైచిలుకు పిల్లలు చనిపోతే ఆపలేని వీళ్ళు.. కొత్త స్కూల్స్ ను నిర్మిస్తాం అనడం విడ్డూరంగా ఉందన్నారు..

## రాష్ట్ర విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రేవంత్ సర్కార్

**నిరాశ పరిచిన రాష్ట్ర బడ్జెట్.. విద్యా రంగానికి అరకొర నిధులు**

**టీజేఎస్ నల్గొండ జిల్లా**

**అధ్యక్షులు, టిపిటిఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర ప్రజలని ప్రైవేట్ విద్య వైపు నెడుతున్న విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని మొత్తం బడ్జెట్ 3,04, 965 కోట్లు అందులో విద్యా శాఖకు కేటాయించింది 23,108 కోట్లు(7.57%) మాత్రమేనని టీజేఎస్ నల్గొండ అధ్యక్షులు టిపిటిఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డి ఆరోపించారు.గత బడ్జెట్ లో విద్యారంగానికి 21,292 కోట్లు(7.3%) కేటాయించగా ఈ బడ్జెట్లో గత బడ్జెట్ కంటే 1,816 కోట్లు మాత్రమే అధికం. విద్యారంగానికి బడ్జెట్లో కేటాయింపులు అంతంత మాత్రమే అన్నారు.ఇది అత్యంత విచారకరం. రాష్ట్ర విద్యారంగాన్ని రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.

## అనుమతి లేకుండా శ్రీనిధి అమౌంట్ వాడితే క్రిమినల్ కేసులు





మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్: మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, శ్రీనిధి జడ్ఎం అనంత కిషోర్, ఆర్ఎం బి. శ్రీలేఖ శ్రీనిధి అమౌంట్‌ను రిసోర్స్ పర్సన్స్ లేదా ఇతరులు అనుమతి లేకుండా ఉపయోగిస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని హెచ్చరించారు.బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (మెప్మా) రిసోర్స్ పర్సన్స్ సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 31లోగా శ్రీనిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని, డాటా సేకరణ పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ యూసుఫ్ మాట్లాడుతూ..ఆస్తిపన్ను, ఎల్ఆర్ఎస్ వసూలు ఈ నెలాఖరుకు 100 శాతం పూర్తవ్వాలని తెలిపారు. అదనంగా కొత్త సంఘాలు విధిగా లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఇప్పటివరకు శ్రీనిధి ద్వారా ?16.84 కోట్లు రుణంగా ఇవ్వగా, అందులో ?2.72 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.సమావేశంలో మెప్మా టిఎంసి పి. బక్కయ్య, సిఓ వెంకటేశ్వర్లు, సతీష్, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఎలాంటి భయం ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

**విద్యార్థులకు పెన్నులు పంపిణీ కార్యక్రమంలో జివికె శ్రీనివాస్ రాథోడ్**

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో లాంటి భయము ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా రాయాలని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని జిల్లా విద్యార్థి సంఘం నాయకులు శ్రీనివాస్ రాథోడ్ సూచించారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల పదవ తరగతి విద్యార్థినిలకు వెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీలు చక్కగా చదువుకొని పరీక్షలు రాసి వారు ఉన్నతమైన స్థానంలో ఉండాలని వారు తెలిపారు.పదవ తరగతి పరీక్షలలో 550 మార్కులు సాధించిన విద్యార్థులకు పారితోషికం కూడా ఇవ్వబడుతుందని వారు సూచించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి హబీబ్ అహ్మద్, కుల్కచర్ల కస్తూర్బా గాంధీ ప్రిన్సిపల్ దేవీ కిషన్, చౌడపూర్ కస్తూర్బా గాంధీ ఎస్ఓ జ్యోతి, కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన విద్యను అభ్యసించాలి

**విద్యార్థి విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ**

**మాజీ సర్పంచి అనురాధ బాల్ రేడ్డి**





క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన విద్యను అభ్యసించాలని విద్యా విషయంలో మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పై పల్లి గ్రామ మాజీ సర్పంచ్ బులుసుని అనురాధ బాల్రెడ్డి సూచించారు. బుదవారం వారు వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు వారి కుమారుడు శ్రీశాంక్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థులకు ప్యాడ్స్ అండ్ పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అనురాధ బాల్ రేడ్డి మాట్లాడుతూ తన వంతు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పదవ తరగతి విద్యార్థులు 10/10 మార్కులు సాధించి మన గ్రామానికి మంచి పేరు తీసుకో రావాలని తెలియజేశారు.అదే విధముగా షాద్ నగర్ వాసవి క్లబ్ సురిశెట్టి నరసింహులు గుప్తా వాటర్ ఫిల్టర్ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు అందజేశారు. వారు మాట్లాడుతూ ఈ రోజుల్లో కలుషితమవుతున్న వాటర్ తాగి పేద విద్యార్థులు అనారోగ్య పాలు కాకుండా ఆరోగ్యంగా ఉండాలని మంచి ఆహారాన్ని ప్రోటీన్స్ తీసుకొని ఆరోగ్యంగా ఉండి పరీక్షల్లో మంచి ఫలితాలు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్ స్కూల్ చైర్మన్ సుధా రాములు గౌడ్,షాద్ నగర్ వాసవి క్లబ్ అధ్యక్షులు మాణిక్యం,ఉపాధ్యాయులు సరిత,రుక్మిణి,శివశంకర్,శ్యాంసుందర్,యాదయ్య,మహమద్, గ్రామ నాయకులు నీల రాఘవేందర్ వడ్డే వెంకటయ్య వెన్న చెట్టి అంజిలయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## మందకృష్ణ ప్లెక్సీకి అభిషేకం



మునుగోడు క్రైమ్ మిర్రర్: అసెంబ్లీ సమావేశంలో ఎస్సి వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ ఆమోదం తెలిపినందుకు మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో ఉద్యమ నాయకులు మందకృష్ణ ప్లెక్సీ కి ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు.మిఠాయిలు పంపిణీ చేశారు.దుబ్బ గోపాల్,పందుల పర్వతాలు, ఎమ్మార్పీఎస్ జిల్లా మండల,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ ని సందర్శించిన డీఎస్పీ శివరాం రెడ్డి



చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల పరిధిలోని జాతీయ రహదారి ఎన్హెచ్65 పెద్ద కాపర్తి వద్ద గల ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్ నీ నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి సందర్శించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా బ్లాక్ స్మార్ట్ ల దీర్ఘకాల సవరణ చేయాలని ఆర్ ఎ సి ఉద్యోగులకు సూచించడం జరిగింది డీఎస్పీ తో పాటు నార్కట్పల్లి సిఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ ఎన్ ధర్మ పాల్గొన్నారు

## విద్యార్థులకు చేయూత




మర్రిగూడ(క్రైమ్ మిర్రర్): మండలంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు భీమనపల్లి గ్రామానికి చెందిన మోర శివ ప్రసాద్ సహకారంతో, ఫెయిర్వెల్ పార్టీ సందర్బంగా అధ్యాపకులు మాస బాలరాజు చేతుల మీదుగా యాభై మంది పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, స్కెల్ లను అందించారు. విద్యార్థుల బాగా చదువుకొని గురువులకు, కన్న తల్లితండ్రులకు పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అధ్యాపకులు కృష్ణారెడ్డి, నీలిమ, వేదవతి, హైమ, మృనాలి, భాగ్యలక్ష్మి, సిరాజ్, తదితరులు పాల్గొన్నారు..

## ఉగాది పురస్కారానికి ఎంపికైన కవి బుక్కా



క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి : ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 23 న నిర్వహించనున్న విశ్వావసు ఉగాది పురస్కారాలు 2025 కు ఖమ్మం నగరానికి చెందిన కవి రచయిత సామాజిక సేవకులు బుక్కా సత్యనారాయణ ఎంపికయ్యారు.ఆయనకు సమాచారం అందింది. హైదరాబాద్ లోని ఈ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో కృషి చేసిన వారిని గుర్తించి వారిని హైదరాబాద్ కి ఆహ్వానించి ప్రతి ఏటా ఉగాది పురస్కారాలు అందిస్తున్నట్లు నిర్వాహకులు సమాచారంలో తెలిపారు.ఈ క్రమంలో ఈ ఏడాదికి గాను ఖమ్మం నగరానికి చెందిన బుక్కా సత్యనారాయణ ను ఎంపిక చేసినట్లు తెలిపారు.ఆయనకు విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది పురస్కారం 23 న ఆదివారం సాయంత్రం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగే వేడుకలో అందజేయన్నట్లు తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ బిసి బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉంది - మాజీ మంత్రి కొప్పుల

జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): నమ్మి ఓటు వేసినందుకు రాష్ట్ర ప్రజలను వంచించింది ఈ కాంగ్రెస్ పార్టీ ఈ బడ్జెట్ తో దళిత బంధు రాంరాం ఈ బడ్జెట్ తో కాంగ్రెస్ పార్టీ అసలు రంగు బయటపడింది - మాజీ మంత్రి కొప్పుల ఇవాళ శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎస్సీ ఎస్టీ బిసి బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీతో పాటు ఆరు గ్యారెంటీల ఊసే లేదని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డాడు ఈరోజు బడ్జెట్ పై ఓ ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది.ఎస్సీ ఎస్టీ బిసి బడుగు, బలహీన వర్గాలను మోసం చేసేలా ఈ బడ్జెట్ ఉందని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఇచ్చిన దళిత బంధు కు బదులుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద 12 లక్షలు ఇస్తామన్నారు.. కానీ ఎలాంటి ఊసే లేదు..అంటే దళిత బంధు కు రాం రాం చెప్పేసినట్లేనా అని ప్రశ్నించారు..!కాంగ్రెస్ పార్టీ అంటేనే దళితులను నమ్మించి వెన్నుపోటు పొడిచే పార్టీ అని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రస్తావనే లేదు..! నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని మోసం చేసిన బడ్జెట్ ఇది. గత పదేండ్ల ప్రగతి కి గండి పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం..రేవంత్ రెడ్డి చేతకాని పాలనాకు నిలువుటద్దం ఈ బడ్జెట్. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న తులం బంగారం, మహాలక్ష్మి, పెన్షన్ల లకు దిక్కు లేదు. అంతే కాకుండా ఈ ప్రభుత్వం యాదవ సోదరులకు గొర్రెలు ఇస్తామని నమ్మబలికి వారి ప్రస్తావనే లేదు. ఆ పథకం ఊసే లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకులాల్లో 80 మందికి పైచిలుకు పిల్లలు చనిపోతే ఆపలేని వీళ్ళు.. కొత్త స్కూల్స్ ను నిర్మిస్తాం అనడం విడ్డూరంగా ఉందన్నారు..





## టెన్త్ క్లాస్ విద్యార్థులకు పెన్నులు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించిన టీచర్ జి.ప్రభాకర్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పరిధిలోని కుస్మసముద్రం గ్రామానికీ చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జి ప్రభాకర్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జై భీమ్ యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం పెన్నులు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించారు.తను జన్మించిన ఊరులో విద్యాభివృద్ధికై పాటుపడతానని వారు తెలిపారు. వారిని గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, జై భీమ్ యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు పుర్ర బాబు, వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు ఈడిగి రాములు, గ్రామ పెద్దలు పుర్ర చంద్రయ్య, డ్యాగ.కేశవులు, వడ్డే.రాములు డ్యాగ సాయన్న, పులి యాదయ్య, డ్యాగ శ్రీను, పుర్ర యాదయ్య, పుర్ర మైసయ్య, వడ్డే తిరుమలయ్య, మమదబాద్ సత్యం,బి శేఖర్ తదితరులు పాల్గొన్నారు,

## బీజేఎంసిలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కృషి

### కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర



గండిపేట్, (క్రైమ్ మిర్రర్): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త సేకరణకు ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ విబిఎస్ కాలనీలో, 20 వ డివిజన్ గాయత్రి నగర్ కాలనీలలో ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కమిషనర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. స్థానికంగా చెత్తను సేకరించి పారిశుద్ధ్య నిర్వహణ కు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు జగన్ మోహన్, యాదగిరి, సుభాష్, శ్రీధర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయించి పార్కులను అభివృద్ధి చేయాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి బుధవారం కాటేదాన్‌లోని ఆయన కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ హార్టికల్చర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై ఆయన అధికారులు, సిబ్బందితో సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పద్మశాలిపురం పార్కు, సారధి యూత్ క్లబ్ జీహెచ్ఎంసీ పార్కు, హనుమాన్ దేవాలయం కళ్యాణ మండపం పార్కు అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయించి పనులను ప్రారంభించాలన్నారు. ఎండాకాలం దృష్టిలో ఉంచుకోని తగిన నీరు సౌకర్యం కల్పించాలని పార్కు సుందరీకరణ పనులపై దష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అర్బన్ బయోడైవర్సిటీ రాజేంద్రనగర్ సర్కిల్ మేనేజర్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలకు నిలయంగా మారిన సాయిచంద్ర కాలనీ

### పట్టించుకోని అధికారులు

### మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ






గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం పుప్పాలగూడలోని సాయిచంద్ర కాలనీలో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మణికొండ పురపాలక సంఘ పరిధిలోని పలు కాలనీల ప్రజానీకం హైటెక్‌సిటీ, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడల రాకపోకలకు సాయిచంద్ర కాలనీలో ఉన్న రెండు రోడ్లను ఉపయోగిస్తున్న కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొని ఉందని, రోడ్ ఫేసింగ్‌లో ఉన్న ఇళ్ల నుంచి ప్రజలు బయటకు రావాలంటేనే ట్రాఫిక్ కారణంగా భయపడుతున్నారని ట్రాఫిక్ రద్దీ దృష్యా స్పీడ్ బ్రేకర్ అమర్చాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నారన్నారు. కాలనీలో రెండు పార్కులు ఉన్నప్పటికి శుచి శుభ్రత పాటించడం లేదని, ఓపెన్ జిమ్ ఉన్న చిన్న పార్కు ప్రాంతంలో మున్సిపాలిటీ వారు వేసిన టైల్స్‌ను ఎవరో పీకేయడం, అట్టి పార్కు గేటు వద్ద రోబో సాండ్ పోసి పార్కును నిరుపయోగంగా ఉంచడం బాధతో తెలిపారన్నారు. పుప్పాలగూడ శ్మశానవాటిక పక్క నుంచి బీఆర్సీకి వచ్చే రోడ్డు చిత్ర విచికత్రంగా మలుపులు తిరిగి ఉన్నదని వాహనాలు ఢీకోట్టే ప్రమాదం ఉందన్నారు. శ్మశానవాటిక పక్కన హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారు 1 ఎంఎల్%వి% రిజర్వాయర్ కట్టి సాంకేతిక కారణాల వలన వాడుకలోకి తీసుకురాక పోవడం వింతగా ఉందన్నారు. ప్రస్తుతం నీటి ఎద్దడిని దృష్టిలో పెటుట్కోని వాడుకలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారన్నారు. పుప్పాలగూడ ధోబిఘట్ శిలాఫలకాన్ని పరిశీలిస్తే అభివృద్ధి కోసం రెండు కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు తెలుస్తుందన్నారు. కానీ అభివృద్ధి పరంగా చూస్తే రెండు కోట్లకు తగ్గట్టుగా కనిపించడం లేదన్నారు. రాత్రిపూట కుక్కల బెడద నుంచి ఉపశమనం పొందేందుకు వీధి శునకాల సంరక్షణ కోసం తొందరగా షెల్టర్ హోమ్ నిర్వహించాలన్నారు. అధికారులు వెంటనే ఈ సమస్యపై చిత్తశుద్ధితో వ్యవహరించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, గోరుకాంటి విఠల్, సంఘం శ్రీకాంత్, దిలీప్, యాలాల కిరణ్, భానుచందర్, సుమనళిని, రమణమూర్తి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## నార్సింగి చౌరస్తాలో మందకృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవ చట్టబద్ధతకై ఆమోదం పొందిన సందర్భంగా నార్సింగి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మందకృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగ అమరవీరుల త్యాగాలు మందకృష్ణ సుధీర్ఘ అలుపెరుగని పోరాటం ఫలితంగానే తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపులి కృష్ణ(కిషన్), రామేశ్వరం నర్సింహ్మా, నరేందర్, పెద్దపులి శేఖర్, లింగపల్లి దేవదాస్, డప్పు రాకేష్, హెచ్.భిక్షపతి, సి.గోపాల్, గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.




## పది పరీక్షలకు సర్వం సిద్ధం

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర



గండిపేట్(క్రైం మిర్రర్): పది పరీక్షలు విద్యార్థులు రాసేందుకు సర్వం సిద్ధం చేసినట్లు బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. ఎస్ఎస్‌సీ పబ్లిక్ ఎక్సమినేషన్‌లో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు. జిల్లా పరిషత్ హై స్కూల్, భవాని మోడల్ స్కూల్, గౌతం మోడల్ స్కూల్, ఎస్ఎంపీ మోడల్ స్కూల్, ఎల్ఎన్ఆర్ కాన్సెప్ట్ స్కూల్‌లలోని ఫర్నీచర్లు, కాంపౌండ్ వాల్స్, విద్యుత్, త్రాగునీరు, సీసీ కెమెరాలు, మరుగుదొడ్లలలో సరైన వసతులు పరిశలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ఆస్తిపన్ను చెల్లించని దుకాణం సీజ్

గండిపేట్(క్రైం మిర్రర్): అస్తిపన్ను చెల్లించకుండా జాప్యం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ అన్నారు. అత్తాపూర్ డివిజన్ ఎంఎం పహాడీ ప్రాంతంలో ఓ వ్యక్తి వ్యాపార సముదాయాన్ని నిర్వహిస్తున్నాడన్నారు. ఇప్పటి వరకు 12 లక్షల ఆస్తిపన్ను బకాయిపడిందన్నారు. ప్రస్తుతం 9 లక్షలు చెల్లిస్తే మిగతా మూడు లక్షలు మాఫీ అవుతాయని నోటీసులు ఇచ్చిన ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదన్నారు. దీంతో దుకాణాన్ని సీజ్ చేశామన్నారు. ఆస్తిపన్ను బకాయిపడితే ఇలాగే వ్యవహరిస్తామని హె చ్చరించారు.



# ఢిల్లీలో జరిగే నిరసను కార్మికులంతా కలిసి విజయవంతం చేయాలి



గండిపేట్(క్రైం మిర్రర్):రాజేంద్రనగర్ మండలం అరంఘర్ చౌరస్తాలో ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, రాజేంద్రనగర్ మండలం ట్రాన్స్పోర్ట్ రంగం కార్యదర్శి కాలే రాజు అధ్యక్షతన ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24 లో ఢిల్లీలో ఉన్నటువంటి పార్లమెంటు భవన్ ముట్టడి కార్యక్రమానికి ట్రాన్స్పోర్ట్ కార్మికులందరూ అధిక సంఖ్యలో నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ట్రాన్స్పోర్ట్ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.ట్రాన్స్పోర్ట్ కార్మికులందరికీ 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం, 2019 మోటార్ వెహికల్ వాహన చట్టం సవరణ చేయాలి, ట్రాఫిక్ వేధింపులు అధిక ఛానల్ లో రద్దు చేసి వేధింపులు అరికట్టాలన్నారు. భారతీయ న్యాయ సంతతి చట్టం సవరణ చేయాలి, అందులో డ్రైవర్లు ఎలాంటి తప్పు లేకున్నా యాక్సిడెంట్ అయినట్లయితే 20 గల తప్పిదం చూడకుండా డ్రైవర్ పైన మోపి విధంగా ఆ చట్టంలో (106) (1)(2)సెక్షన్ ను ఉపసంహరించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం కోసం ప్రజలకు సంక్షేమ అందిస్తున్న రూపంలో ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఇతర ఆర్టీసీ అప్పు మొత్తం ప్రభుత్వమే భరించాలన్నారు. అలా కాకుండా ఆర్టిసి మీద రుద్దుతుంది వెంటనే దాన్ని వెనక్కి తీసుకొని ప్రభుత్వమే అప్పు మొత్తం భరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలన్నారు. ఆర్టీసీలో విద్యుత్తు బస్సులను తీసుకురాకూడదు, అలాగే ఆటో క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాప్ తీసుకురావాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన డ్రైవర్ల అందరికీ రుణభృతి సంవత్సరానికి 15000 రూపాయలు ఇవ్వాల అని డిమాండ్ చేస్తూ ఢిల్లీ పార్లమెంటు ముట్టడిని విజయవంతం చేయాలి అలాగే ఈ నెల 21వ తేదీన రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై పోరుకు ఇందిరాపార్కు ధర్నాకు అధిక సంఖ్యలో ట్రాన్స్పోర్ట్ కార్మికుల పాల్గొనాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇమ్రాన్, జాంగిర్, హుస్సేన్, వినోద్ నాయక్, రాజు, వెంకటేష్ గౌడ్, నరసింహ, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# వట్టినాగులపల్లిలో సాండ్ బజార్ ప్రారంభం





గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ మైన్స్ జియాలజీ సహకారంతో తెలంగాణ మినరల్ డెవలప్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ వద్ద నూతనంగా సాండ్ బజార్ ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన సాండ్ బజార్ కార్యక్రమానికి తెలంగాణ మినరనల్ డెవలప్ కార్పొరేషన్ చైర్మన్ ఈ.అనిల్‌కుమార్, తెలంగాణ మైన్స్ జియాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజి శశాంక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాలను అడ్డుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ప్రతి 30 కిలోమీటర్లకు ఒక దగ్గర సాండ్ బజార్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు మూడు ప్రాంతాలలో సాండ్ బజార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అతి త్వరలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో అన్ని ప్రాంతాలలో సాండ్ బజార్ ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ మినరల్ డెవలప్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్‌లో దొడ్డు ఇసుక మెట్రిక్ టన్నుకు 1600, సన్న ఇసుక మెట్రిక్ టన్నుకు 1800, రూపాయలకు 365 రోజులు వినియోగదారులకు ఇదే ధరలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. 24/7 వినియోగదారులకు బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, టి పిసిసి ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మండల అధ్యక్షులు అశోక్‌యాదవ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్‌ముదిరాజ్, నార్సింగి మున్సిపాలిటీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర విజ్ఞానంపై అవగాహనను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ



గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : విద్యార్థి దశ నుంచే అనుభూతులు కల్పిస్తూ శాస్త్ర విజ్ఞానంపై అవగాహనను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ అన్నారు. ఉపాధ్యాయులు మహేశ్వర్, మమత, యాదమ్మ, లక్ష్మిల ఆధ్వర్యంలో విద్యార్థులు అంతరిక్ష యాత్రికులు సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమికి తిరిగి వచ్చిన దృశ్యాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు అంతరిక్ష ప్రయాణాల గురించి అవగాహన కలిగించడంతో పాటు, భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, అంతరిక్ష యాత్రికులుగా ఎదగాలనే ఆసక్తిని పెంచిందన్నారు. విద్యార్థులు ఈ గొప్ప ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఇలాంటి అరుదైన సందర్భాలను ప్రత్యక్షంగా చూడడం విద్యార్థుల్లో విజ్ఞానపిపాసను పెంచుతుందన్నారు. భవిష్యత్తులో వారు శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్నత స్థాయికి చేరేలా ప్రోత్సాహం అందించడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు సైతం తమ భావాలను తెలియజేస్తూ, అంతరిక్ష యానం, శాస్త్ర సాంకేతికతలపై మరింత తెలుసుకోవాలనే ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.



# పిట్లం నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన రాజా నరేందర్ గౌడ్

పిట్లం క్రైమ్ మిర్రర్: కామారెడ్డి జిల్లా పిట్లం మండల నూతన తహసిల్దార్ గా బుధవారం రాజ నరేందర్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.పిట్లం మండల వాసులకు ఎప్పటికీ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అదేవిధంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నూతన తహసిల్దార్ రాజ నరేందర్ గౌడ్ తెలిపారు.ఇక్కడ పని చూసిన వేణుగోపాల్ బిచ్కుంద కు బదిలీపై వెళ్లారు.



# నా భర్త మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

మందమర్రి టౌన్ మార్చ్ 19 క్రైమ్ మిర్రర్: మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీ వాస్తవ్యులు నస్పూరి వినయ్ ఇటీవల మనస్థాపానికి గురై మంచిర్యాల లో రైలుకు పడి ఆత్మహత్య చేసుకున్నారాని మృతుని భార్య భాగ్యలక్ష్మి బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినయ్ అంగడి బజార్ లోని ఒడ్నాల మమత అనే మహిళతో సంబంధం వల్ల ఆమె భర్త ఒడ్నాల శ్రీనివాస్ ఆమె భర్త స్నేహితులు నరేందర్, సురేందర్, రాజిరెడ్డి అనే వ్యక్తులు వినయ్ ను బెదిరించి తిట్టి కొట్టి మానసికంగా వేధించారని అన్నారు.సదర మహిళలు చెప్పుతో కొట్టి హింసించడంతో మానసికంగా బాధపడి చివరికి రైలుకు పడి ఆత్మహత్య చేసుకున్నాడు అని తెలిపారు. కాగా ఈ విషయమే రైల్వే పోలీసులు సాక్షులను సాక్షుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆ కేసులు రైల్వే నుండి స్థానిక సివిల్ పోలీసులకు అప్పగించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.ఈ కేసులో లోతుగా పోలీసులు దర్యాప్తు చేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని అప్పుడే మాకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.నా భర్త మృతికి కారకులైన వడ్నాల శ్రీనివాస్ అతని భార్య ఒడ్నాల మమతను కఠినంగా శిక్షించాలని అంతేగాక ఈ కేసులో నా భర్తను హింసించిన వారందరినీ పోలీసుల అదుపులో కి తీసుకొని వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు.మా కుటుంబానికి న్యాయం చేయాలని మా కుటుంబానికి ఆధారం లేకుండా పోయిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రమాదాల నివారణకై మిషన్ త్రిబుల్ ఆర్ కార్యక్రమంతో అవగాహన సదస్సు**

**ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**



నల్లగొండ(క్రైమ్ మిర్రర్): రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ త్రిబుల్ఆర్ రోడ్డు సేఫ్టీ, రోడ్డు రూల్స్, రోడ్డు రెస్పాన్సుబిలిటీ కార్యక్రమం ద్వారా, వేములపల్లి మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా, రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ, ప్రమాదాల బారిన పడకుండా ఉండాలన్నారు. ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ, అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని, ఏదైనా కార్యక్రమానికి వెళ్ళాలంటే ముందుగానే బయలుదేరడం మంచిది అన్నారు.వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ, సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలన్నారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కావలసిన తగు సూచనల పైన గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, వారు ప్రమాదాలకు గల కారణాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రమాదాలు గురైనప్పుడు సిపిఆర్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర రాజు, సీఐ ప్రసాద్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, లక్మయ్య , డిటి ఆర్బి ఇంచార్జ్ రిటైర్డ్ సీఐ అంజయ్య, పోలీసు కళా బృందం, స్థానిక పెద్దలు, 300 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ గా బాలినేని నాగేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం మార్చి 19 : పాల్వంచ మండలం శ్రీకనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మతల్లి గుడి) ఆలయ కమిటీ చైర్మన్ గా బాలినేని నాగేశ్వర రావు, కమిటీ సభ్యులుగా చీకటి కార్తీక్, సందుపట్ల రమ్యారెడ్డి తో పాటుగా పలువురిని నియమిస్తు దేవాదయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా తమకు ఈ బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ధన్యవాదాలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 గురువారం 20-3-2025

# పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను ఇవ్వాలి

**సామాజిక కార్యకర్త వెంకట్ రెడ్డి**



చౌటుప్పల్, మార్చి 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): 2025-26 సంవత్సరానికి టీఎస్ విద్యా బడ్జెట్ కేవలం 7.57% (23,108 కోట్లు) మాత్రమే, ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన 15% కంటే చాలా తక్కువ. ఇది నిరాశాజనకమనీ సామాజిక కార్యకర్త వెంకట్ రెడ్డి అన్నారు. 25-26 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్ మొత్తం 3,04,965 కోట్ల కాగా విద్యకు కేవలం 23,108 వేల కోట్లు (7.57%) మాత్రమే కేటాయించి సంక్షోభం లో ఉన్న ప్రభుత్వ విద్యను బయట పడేయలేరన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పౌర సమాజం విద్యకు 15% కేటాయించాలని పెద్ద ఎత్తున ఆందోళన చేసినప్పటికీ ముఖ్యమంత్రికి వేలాది ఉత్తరాలు రాసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదనడానికి బడ్జెట్ లోని అంకెలే సాక్ష్యం అని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ విద్య మీద నమ్మకాన్ని కోల్పోయి 65% తల్లిదండ్రులు ఆర్థిక భారం అయినప్పటికీ ప్రైవేటు పాఠశాలలో చదివించుకుంటున్నారన్నారు. పేద వర్గాల పిల్లల కు నాణ్యమైన విద్య ను ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నట్లు కనిపించడం లేదని అన్నారు. కేటాయించిన బడ్జెట్ అత్యధిక శాతం విద్యా శాఖ సిబ్బంది జీత భత్యాలకే ఖర్చు అవుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ ప్రతిష్టాత్మకం అని చెపుతున్న రెసిడెన్షియల్ పాఠశాలలు కిరాయి బిల్డింగులలో నడుస్తున్న వాటి స్థానం లో ఏర్పాటు చేస్తున్నవే తప్ప అదనంగా విద్యార్థులకు విద్య ను అందుకునే అవకాశం లేదని వెంకట్ రెడ్డి అన్నారు.




## ఘనంగా మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి బుధవారం కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో భారత కమ్యూనిస్టు పార్టీ చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా నాయకులు దోనూరి నర్సిరెడ్డి, బూరుగు కృష్ణారెడ్డి లు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వెట్టిచాకిరిని రద్దు చేయాలని, దున్నేవాడికే భూమి కావాలని, నైజాం నవాబు గద్దె దిగాలనే నినాదాలతో సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపారన్నారు. ఆ పోరాటం ఫలితంగానే తెలంగాణలో 4వేల మంది వీర మరణం పొందారన్నారు. 3 వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయి అని అన్నారు. 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేశారన్నారు. ఆమె త్యాగం మరువలేనిదని అన్నారు. నేటి యువత మల్లు స్వరాజ్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎండి పాషా, రాగిరి కిష్టయ్య, పల్లె మధుకృష్ణ, మండల నాయకులు తడక మోహన్, పొట్ట శ్రీను, కొండే శ్రీశైలం, చీర్క సంజీవరెడ్డి, అలివేలు, చప్పిడి రాఘవరెడ్డి, బత్తుల దాసు, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాట ఫలితమే వర్గీకరణ చట్టం

**ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ**




**చౌటుప్పల్, మార్చి 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం వల్లనే ఎస్సీ వర్గీకరణ చట్టం రావడం జరిగిందని చౌటుప్పల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ. మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల ఉద్యమ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలైందని అన్నారు. మందకృష్ణ మాదిగ, మాదిగ జాతిలో పుట్టడం మాదిగ జాతి చేసుకున్న అదృష్టమని ఆయన అన్నారు. మాదిగ జాతికి అభినవ అంబేద్కర్ గా మందకృష్ణ మాదిగను అభివర్ణిస్తున్నామని ఆయన అన్నారు. ఒక్కడిగా ఉద్యమాన్ని మొదలుపెట్టి 30 ఏళ్లుగా దేశం మొత్తం తిరిగి జాతిని చైతన్యం చేస్తూ అన్ని పార్టీల మద్దతును కూడగట్టి దేశ ప్రధానినే ఒప్పించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు దానికి నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగ కు ఉందని ఆయన అన్నారు. మాదిగ జాతి కలను సాకారం చేసిన మందకృష్ణ ప్రతి మాదిగల గుండెల్లో ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్ కుమార్, సీనియర్ నాయకులు బోయ దేవేందర్, మాజీ సర్పంచులు ఊదరి నరసింహ, ఆల్మాస్ పేట కిష్టయ్య, గుడ్డేటి యాదయ్య, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, పస్తం గంగ రాములు, చింతల సాయిలు, దొనకొండ కృష్ణ, ఊదరి నరసింహ, ఎమ్మార్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, కార్యదర్శి బొందు గణేష్, మున్సిపాలిటీ పట్టణ నాయకులు బోదుల లింగస్వామి, ఊదరి శ్రీనివాస్, బోయ సంపత్, తూర్పుంటి వంశీ, బోయ అరవింద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

**మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టు సాయిసుందర్ ముదిరాజ్**




**చౌటుప్పల్, మార్చి 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చౌటుప్పల్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గట్టు సాయిసుందర్ ముదిరాజ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.



## శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం హుండీల లెక్కింపు

చౌటుప్పల్, మార్చి 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం.. దండు మల్కాపురం గ్రామం దేవస్థానమునకు భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను ఈరోజు విప్పి లెక్కించగా 115 రోజులకు గాను 13,76,523/- (అక్షరాల పదమూడు లక్షల డెబ్బై ఆరువేల ఐదువందల ఇరవై మూడు రూపాయలు) ఆదాయము వచ్చినట్లు కార్యనిర్వహణ అధికారి ఎస్. మోహన్ బాబు తెలిపారు. హుండీల లెక్కింపు భువనగిరి డివిజన్ పరిశీలకురాలు ఎం వెంకటలక్ష్మి, ఆలయ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, ధర్మకర్తలు బుర్ర స్వామి గౌడ్, కంచర్ల ప్రవీణ్ రెడ్డి, అత్తాపురం అంజిరెడ్డి, గుండ్ల అశోక్, చిట్టంపల్లి జంగయ్య, ఎల్లంకి రమేష్ చారి, ఈడుదుల పరమేష్ యాదవ్, చేపూరి మహేష్, పబ్బు కిరణ్ గౌడ్, సంగెం యాదమ్మ మల్లేష్, ఎలువర్తి రవీందర్, అర్చకులు వి శివప్రసాద్ శర్మ, ఏ సత్తిరెడ్డి జూనియర్ అసిస్టెంట్ దుర్గా, శివశక్తి సాయి సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, దేవాలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యకు ఇచ్చిన హామీ అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

**బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ**



చౌటుప్పల్, మార్చి 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యకు మరోసారి మొండి చేయి చూపించింది. ఇచ్చిన హామీని నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ తెలిపారు. గత ప్రభుత్వానికి భిన్నంగా విద్యకు 15% నిదులు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఈ బడ్జెట్ లో కేవలం 7.57% శాతం మాత్రమే కేటాయించడం భాదాకరమని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి గా అమలు చేయకపోవడంతో విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంలో పూర్తిగా విఫలమయిందని అన్నారు. ఈ ప్రభుత్వాలు విద్యకు అధిక నిధులు కేటాయించకపోవడం వల్ల 36 రాష్ట్రాలలో మన తెలంగాణ రాష్ట్రం లో విద్యాసామర్థ్యలు అందిచడంలో 35 స్థానంలో ఉందన్నారు. ఇది పాలక వర్గాల నిర్లక్ష్యమే కదా అని తెలిపారు.



## సిబ్బంది సమస్యల పరిష్కారంకే "పోలీస్ దర్బార్"

**విధుల్లో నిర్లక్ష్యం వద్దు...అందరం సమన్వయంతో కలిసి పని చేద్దాంపోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరోఈ రోజు రామగుండం కమిషనరేట్ ఏఆర్ సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారి ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం కు సీపీ హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొని సమస్యలను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... మనమందరం ఒక కుటుంబం. అందరం సమన్వయంతో క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విధులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ మరియు యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద ఆలోచన రాదు అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోండి. మానసిక శారీర ఒత్తిడి నుండి దూరం కావచ్చు అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో లో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్,వామన మూర్తి, సంపత్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలాంటి భయలు లేకుండా నిర్భయంగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

**ఒత్తిడి నీ అధిగామించి పరీక్షలకు సిద్ధం కావాలి : డీసీపీ కరుణాకర్**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరోలియువతకి వాలీబాల్ కిట్స్ పంపిణి**






పోలీసులు-మీకోసం లో భాగంగా ఓదెల మండలంలోని పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ- విద్యార్థులకు అవగాహన సదస్సు, ప్యాడ్స్, పెన్స్ పంపిణి కార్యక్రమం ను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో %గ్రానీూ%- ఓదెల పాఠశాలలో నిర్వహించడం జరిగింది అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి డీసీపీ %ఌా%. కరుణాకర్ హాజరై విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడ్లడడం జరిగింది. పరీక్ష సామగ్రి పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్స్ ను డిసిపి కర్ణాకర్,పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ గారి చేతుల మీదుగా అందజేశారు.ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ...పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన విడి ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని డి సి పి గారు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు నిర్భయంగా ఎలాంటి భయాలకు, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలు రాయాలని సూచించారు.. ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. దాదాపుగా ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులే ఉంటారువారందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తారు కాబట్టి వారికి సహకారంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని డీసీపీ గారు సూచించారు.కనగర్తి, ఓదెల, పోత్కపల్లి మండలాలకు చెందిన యువతకి వాలీబాల్ కిట్స్ అందజేయడం జరిగింది. డిసిపి గారు ఏసిపి ఇతర పోలీసు అధికారులు అందరూ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్, సిబ్బంది, వై రమేష్ ఎంఈఓ,, హరి ప్రసాద్ జిహెచ్ఎంఈఓ జి అంజన్ కుమార్, అనిత సైకియాట్రిస్ట్, లక్ష్మీనారాయణ ఇన్చార్జ్ హెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ ఓదెల, బి సాంబయ్య జిహెచ్ఎంపిహెచ్ఎస్ పోత్కపల్లి, ఎన్ ఏసుదాసు జిహెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ కొలనూరు, వై రమేష్ జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ కనగర్తి, ఈ జె సర్వోత్తమ్ రెడ్డి ఇన్చార్జి హెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ గుంపుల, జి శ్రీనివాస్ ప్రిన్సిపల్ మోడల్ స్కూల్, కే జ్యోతి కేజీబీవీ స్కూల్ ఓదెల, మరియు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లభనేని వంశీకి మరో షాక్

## ఆత్మకూరు కేసులో గన్నవరం కోర్టు రిమాండ్

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ కి మరోషాక్ తగిలింది.. ఇప్పటికే సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో ఈ నెల 28వ తేదీ వరకు రిమాండ్ ఖైదీగా వల్లభనేని వంశీ ఉన్నారు.. అయితే, ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన కబ్జా కేసులో వల్లభనేని వంశీకి ఏప్రిల్ 1వ తేదీ వరకు గన్నవరం కోర్టు రిమాండ్ విధించింది. కాగా, కబ్జా కేసులో వల్లభనేని వంశీ మోహన్‌పై నమోదైన కేసులో కోర్టు పీటీ- వారెంట్‌కు అనుమతి ఇవ్వటంతో గన్నవరం కోర్టులో వంశీని పోలీసులు హాజరుపరిచారు.. విజయవాడ సబ్‌జైలులో వల్లభనేని వంశీని అదుపులోకి తీసుకుని.. గన్నవరం తరలించిన ఆత్మకూరు పోలీసులు.. గన్నవరం కోర్టులో వల్లభనేని వంశీ మోహన్‌ను హాజరుపరిచారు.. అయితే, ఆత్మకూరు పీఎస్‌లో నమోదైన భూ కబ్జా కేసులో వల్లభనేని వంశీకి ఏప్రిల్ 1వ తేదీ వరకు రిమాండ్ విధించింది గన్నవరం కోర్టు.. అనంతరం తిరిగి విజయవాడ సబ్ జైలుకు వంశీని తరలించారు పోలీసులు.. ఇప్పటికే సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఈ నెల 28వ తేదీ వరకు రిమాండ్‌లో ఉన్న వల్లభనేని వంశీకి.. తాజా రిమాండ్‌తో బిగ్ షాక్ తగిలినట్టు- అయ్యింది.. అంటే.. రిమాండ్‌లో ఉండగానే.. మరో రిమాండ్ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది..








# అశోక్‌లీలాండ్ రాకతో 600మందికి ఉద్యోగాలు

## మలిదశలో మరో 1200మందికి అవకాశం

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** అశోక్‌లేలాండ్ ప్లాంట్ ద్వారా తొలిదశలో 600మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. ఈ యూనిట్ ద్వారా ఫేజ్-1లో 600 మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కనుండగా. ఫేజ్-2లో 1,200 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని చెబుతున్నారు.. ఇక, అశోక్ లేలాండ్ యూనిట్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి నారా లోకేష్ హాజరై ప్రారంభించారు. ఏపీ ప్రభుత్వంపై నమ్మకంతో 90 రోజుల్లోనే యూనిట్ ను ప్రారంభించిన అశోక్ లేలాండ్ సంస్థకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.. మహారాష్ట్రకు ముంబై, కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై, తెలంగాణకు హైదరాబాద్ ఉంది.. మరి ఏపీకి ఏముంది అని అడిగారు.. దానికి ఒక్కటే చెప్పా.. మా బ్రాండ్ చంద్రబాబు అని చెప్పాను అని గుర్తుచేసుకున్నారు. కృష్ణా జిల్లా మల్లవల్లి పారిశ్రామికవాడలో అశోక్ లేలాండ్ బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్‌ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు.. దీంతో, అమరావతిలో తొలి ఆటోమొబైల్ ప్లాంట్‌గా నిలిచింది అశోక్ లేలాండ్.. ఈ యూనిట్‌లో ఎలక్ట్రిక్, డీజిల్ బస్సుల బాడీ బిల్డింగ్ యూనిట్ ఏర్పాటు- చేసింది హిందూజా గ్రూప్.. ఈ ప్లాంట్ ఏడాదికి 2,400 బస్సుల ఉత్పత్తి సామర్థం కలిగి ఉంది.ఇక, ఈ పర్యటనలో అభయాంజనేయ స్వామి ఆలయంలో మంత్రి లోకేష్ ప్రత్యేక పూజలు చేశారు.. హనుమాన్ జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయానికి చేరుకున్న రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్.. మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లో అశోక్ లేలాండ్ ప్లాంట్ ను ప్రారంభించడానికి ముందు అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేశారు. ఆలయ అర్చకులు మంత్రి లోకేష్ కు ఆశీర్వచనాలు అందజేశారు. మంత్రి లోకేష్ ఆలయానికి వచ్చిన సమయంలో గన్నవరం నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మోడీని ప్రశంసించిన థరూర్

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ని ప్రశంసించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ వైఖరిని మొదట్లో తాను విమర్శించానని, అయితే మూడేళ్ల తర్వాత భారత్ వైఖరి చెల్లుబాటు- అయిందని అన్నారు. భారత వైఖరిని విమర్శించి తాను ఒక మూర్ఖుడిలా మిగిలానని అన్నారు. ప్రపంచానికి శాంతి అనేది చాలా కీలకమని, యుద్ధరంగంలో శాంతి సాధ్యం కాదని నరేంద్ర మోదీ అనేవారని, చాలా తక్కువ దేశాలకు సాధ్యమయ్యే శాశ్వత శాంతిని తీసుకువచ్చే స్థితిలో ప్రస్తుతం మన దేశం ఉందని అన్నారు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

## 92వేల మార్క్‌కు చేకున్న తులం బంగారం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** దేశీయంగా బంగారం ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న భారీ డిమాండ్ కారణంగా ఇటీవల రూ.90 వేల మార్కు దాటేసిన పసిడి.. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో రూ.92 వేల మార్కుకు చేరువైంది. 10 గ్రాముల స్వచ్ఛమైన ధర బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరినట్లు- ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. వివాహాల సీజన్ కావడం దేశీయంగా బంగారానికి డిమాండ్ పెరిగినట్లు- పేర్కొంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల ధర రూ.91,150 పలుకుతోందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులకు తోడు, అమెరికా ఆర్థిక వ్యవస్థలో వృద్ధి నెమ్మదించడం కూడా పసిడివైపు పెట్టుబడులు మళ్లేందుకు దోహదం చేస్తున్నాయి. దీంతో అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర మంగళవారం రూ.91,250గా ఉండగా.. బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం కూడా 10 గ్రాములు రూ.91,500 పలుకుతోంది. అటు- అంతర్జాతీయ మార్కెట్‌లోనూ స్పాట్ గోల్డ్ ఔన్సు 3039 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో 3045 డాలర్లకు చేరింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ట్రంప్ అధికారంలోకి వచ్చాక నెలకొన్న వాణిజ్య భయాలు సురక్షిత పెట్టు-బడి సాధనంగా భావించి బంగారం పెట్టు-బడులపై మొగ్గు చూపుతున్నారని అబన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమి-టె-డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా తెలిపారు.

# నాడు-నేడు పేరుతో విద్యావ్యవస్థ పతనం

- గత ప్రభుత్వ హయాంలో దిగజారిన ప్రమాణాలు
- టీచర్ల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం నిషేధం
- నాణ్యమైన విద్యను అందించేలా పక్కాగా చర్యలు
- మండలిలో విద్యావ్యవస్థపై వాడీవేడీ చర్చ
- మంత్రి లోకేశ్, బొత్స మధ్యమాటల యుద్ధం



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** పాఠశాలల హేతుబద్ధీకరణపై సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారా లోకేష్, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుధం కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా వెనుకబడి పోయాయని, 'నాడు-నేడు' పేరుతో విద్యా వ్యవస్థను పతనావస్థకు చేర్చారని టీడీపీ సభ్యులు మండిపడ్డారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని మంత్రి లోకేష్ అన్నారు. మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనడం సరికాదని, మంత్రి గారికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదని బొత్స పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదు. విద్య ప్రమాణాలు పెంచేందుకు కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నాం. ఐదవ తరగతి పిల్లలు రెండవ తరగతి తెలుగు చదవటానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులపై పూర్తిగా దృష్టి పెట్టాం. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తున్నాం. తరగతి గదుల్లో -టె-క్నాలజీని జోడించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా క్లాసుల నిర్వహణకు చర్యలు చేపట్టాం. వచ్చే ఏడాది నుంచి తల్లిదండ్రులకు విద్యార్థుల రిపోర్ట్ కార్డులు పంపిస్తాం. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై మండలి విపక్ష నేత బొత్స మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనటం సరికాదు. మంత్రికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఏనాడూ 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భం లేదు. సౌకర్యాలు లేవనడం కరెక్ట్ కాదు. సౌకర్యాలపై సభ్యులందరినీ తీసుకెళ్లి స్టడీ టూర్ పెట్టండి. 2014-19 మధ్య స్కూల్స్ ఎలా ఉన్నాయి, 2019-24 మధ్య ఎలా ఉన్నాయో పెద్దలతో గ్రామసభలు పెట్టి చర్చిద్దాం. ఒక్కో ప్రభుత్వానికి ఒక్కొక్క విధానం ఉంటు-ంది. తెలుగు మీడియంతో పాటు- ఇంగ్లీష్ మీడియం కూడా ప్రోత్సహించాలన్నదే మా విధానం. ప్రాథమిక విద్య నుంచి టోఫెల్ విద్యను నేర్పించడం.. ఇంగ్లీష్ మీడియంలో ఐబి విద్యను అందించడం.. సెంట్రల్ సిలబస్ సిబిఎస్ఈని ప్రవేశపెట్టాం. మొన్న 80??? మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాశారు. కిందిస్థాయి నుంచి కమ్యూనికేషన్ కోసం ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ ను అందుబాటు-లోకి తెచ్చాం. రేపు ఈ సబ్జెక్ట్ మీద చర్చించాలని మేం కోరాం. ఈరోజు ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని మేం వాయిదా తీర్మానం ఇచ్చాం. నేను తప్పు మాట్లాడితే రికార్డుల నుంచి నా మాటలను తొలగించండి.

# థర్డ్ డిగ్రీ ప్రయోగించారా?

## పోసానికి న్యాయమూర్తి ప్రశ్న

**గుంటూరు,(క్రైమ్ మిర్రర్):** థర్డ్ డిగ్రీ ప్రయోగించారా అంటూ సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని గుంటూరు కోర్టు న్యాయమూర్తి ప్రశ్నించారు..సీఐడీ విచారణపై పోసానిని గుంటూరు కోర్టు జడ్జి ప్రశ్నించారు.. విచారణ సక్రమంగా జరిగిందా? థర్డ్ డిగ్రీ వాడారా? అని ప్రశ్నించగా.. జడ్జి ప్రశ్నలకు సమాధానమిచ్చిన పోసాని.. థర్డ్ డిగ్రీ ఉపయోగించలేదు, లాయర్ల సమక్షంలోనే విచారణ జరిగిందని తెలిపారు.. ఇక, గుంటూరు కోర్టులో విచారణ ముగిసిన తర్వాత.. గుంటూరు సబ్ జైల్‌కు పోసాని కృష్ణమురళిని తరలించారు. పోసాని కృష్ణ మురళిని సీఐడీ పోలీసులు ప్రశ్నించారు.. నాలుగు గంటలపాటు- పోసానిని విచారించారు పోలీసులు.. విచారణలో అనేక అంశాలపై పోసాని ప్రశ్నించారు.. అయితే, సమయం సరిపోకపోవడంతో మరోసారి పోలీసుల విచారణకు అడిగే అవకాశం ఉందంటు-న్నారు.. మరోవైపు, పోసాని కృష్ణమురళి పై సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో బెయిల్ పిటిషన్‌పై విచారణ రేపటికి వాయిదా పడింది.. అయితే, సీఐడీ పోలీసుల విచారణ అనంతరం మరో సారి గుంటూరు జీజీహెచ్‌కు పోసాని కృష్ణ మురళిని తరలించారు వైద్య పరీక్షలు నిర్వహించారు.. వైద్య పరీక్షలు అనంతరం పోసానిని గుంటూరు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎ-క్సై-÷-సజ్ కోర్టులో హాజరు పరిచారు సీఐడీ పోలీసులు..



# రైళ్లపై దాడుల్లో 7,971 కేసులు నమోదు

## ధర్మపురి అర్వింద్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ జవాబు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** వందేభారత్ సహా ఇతర రైళ్లపై రాళ్ల దాడులకు సంబంధించి 2023 నుంచి ఫిబ్రవరి 2025 వరకు మొత్తం 7,971 కేసులు నమోదైనట్లు- రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. వీటికి సంబంధించి 4,549 మందిని అరెస్టు చేశామని చెప్పారు. రాళ్ల దాడుల ఘటనల వెనక ఉన్న కారణాలను తెలుసుకోవడం కోసం నిజనిర్ధరణ కమిటీ నుంచి నివేదిక కోరిందా? అని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి ఈ సమాధానం ఇచ్చారు. ఫిబ్రవరి 2025 వరకు వందేభారత్ సహా వివిధ రైళ్లపై 7,971 రాళ్ల దాడుల ఘటనలు చోటుచేసుకున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతికేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నాం. ఈ ఘటనలకు పాల్పడిన వారిలో ఇప్పటివరకు 4,549 మందిని అరెస్టు చేశాం' అని రైల్వే మంత్రి వెల్లడించారు. ఈ దాడుల వల్ల దెబ్బతిన్న రైళ్ల మరమ్మతుల కోసం రూ.5.79 కోట్లు- ఖర్చు చేశామన్నారు. ఈ తరహా ఘటనలు నియంత్రించేందుకు జీఆర్పీ, జిల్లా పోలీసులు, స్థానిక అధికారులతో కలిసి ఆర్పీఎఫ్ పని చేస్తోందని రైల్వే మంత్రి పేర్కొన్నారు. రాళ్ల దాడుల వల్ల కలిగే పర్యవసానాలను తెలియజేస్తూ ట్రాకులకు సమీపంలోని నివాస ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. సంఘ వ్యతిరేక శక్తులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేశామన్నారు. అన్ని రాష్ట్రాల్లో రాష్ట్రస్థాయి భద్రతా కమిటీలు కూడా ఏర్పాటు- చేశామన్నారు. రవాణా రంగానికి సంబంధించి హైపర్‌లూప్ అనేది ఇప్పుడే అభివృద్ధి చెందుతోన్న సాంకేతికత అని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం ఇది ప్రారంభ దశలో ఉందని, సాంకేతిక, భద్రతాపర ప్రమాణాలను అంతర్జాతీయంగా రూపొందించాల్సి ఉందని చెప్పారు. 'హైపర్‌లూప్ ఇతర రవాణా వ్యవస్థల కంటే వేగంగా మరింత శక్తి సామర్థంతో, స్థిరంగా ఉంటుందని అంచనావేస్తున్నారు. హైపర్‌లూప్ -టె-క్నాలజీలో ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు- చేసేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని రిసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్,ఐఐటీ-మద్రాస్‌తో ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసిందని చెప్పారు. ఇందుకోసం రూ.20.89 కోట్ల నిధులను కేటాయించినట్లు- తెలిపారు. హైపర్‌లూప్ ను అయిదో రవాణా విధానంగా అభివర్ణిస్తారు. ఇది సుదూర ప్రయాణాలకు ఉద్దేశించిన హైస్పీడ్ రవాణా వ్యవస్థ. ఇందులో శూన్యంతో కూడిన గొట్టాలు ఉంటాయి. వీటిలో రైలు బోగీలను పోలిన పాడ్‌లు ప్రయాణిస్తాయి. ఈ విధానంలో మ్యాగ్నెటిక్ లెవిటేషన్ సాంకేతికతను ఉపయోగిస్తారు. ఫలితంగా పాడ్‌ల దిగువ భాగం.. పట్టాలను తాకకుండా దాదాపు అంగుళం మేర గాల్లో ఎగురుతుంటాయి. దీనికితోడు ఇవి ప్రయాణించే గొట్టాల్లో గాలి దాదాపుగా లేకపోవడం వల్ల రాపిడి, వాయు నిరోధకతకు తావుండదు. గంటకు వెయ్యి కి.మీ. వేగాన్ని ఈ పాడ్‌లు అందుకునే వీలుందని వివరించారు.

# ప్రియుడితో కలసి భర్తను హత్య చేసిన భార్య

## ముక్కలుగా చేసి..డ్రమ్ములో వేసి సిమెంట్ పూత

## యూపిలో వెలుగు చూసిన దారుణ ఘటన

**లక్నో,(క్రైమ్ మిర్రర్):** తన కూతురు పుట్టిన రోజు వేడుకల కోసం విదేశాల నుంచి ఇంటికి వచ్చిన భర్తను.. తన ప్రియుడితో కలిసి భార్య హత్య చేసి.. ముక్కలుగా చేసి సిమెంట్ వేసి ప్యాక్ చేసింది. ఈ దారుణ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మీరట్‌లోని బ్రహ్మపురి ఇంద్రానగర్ ఫేజ్ 2కి చెందిన సౌరభ్ కుమార్ 2016లో గౌరీపురానికి చెందిన ముస్కాన్ రస్తోగిని ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే తాను భార్యతో కలిసి ఉండటం కోసం తన మర్చెంట్ నేవీ ఉద్యోగాన్ని వదిలేశాడు సౌరభ్. ఈ విషయం అతని కుటు-ంబసభ్యులకు నచ్చకపోవడంతో సౌరభ్ తన భార్యతో కలిసి వేరే కాపురం పెట్టాడు. 2019లో వీరికి కూతురు పుట్టింది. అయితే అంతకు ముందే ముస్కాన్‌కి సాహిల్ శుక్లా అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని సౌరభ్‌కు తెలిసింది. దీంతో వీరిద్దరు విడాకుల వరకూ వెళ్లారు. కానీ, కూతురి భవిష్యత్తు గురించి ఆలోచించి సౌరభ్ మళ్లీ 2023లో మర్చెంట్ నేవీ ఉద్యోగంలో చేరాడు. ఈ క్రమంలో అతను దేశం వదలి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. కూతురి పుట్టిన రోజు కోసం ఫిబ్రవరి 24వ తేదీన సౌరభ్ భారత్‌కు వచ్చాడు. కానీ, అప్పటికే ప్రేమలో చాలా దూరం వెళ్లిన ముస్కాన్, సాహిల్.. సౌరభ్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మార్చి 4వ తేదీన ముస్కాన్ సౌరభ్ తినే ఆహారంలో మత్తుమందు కలిపింది. దీంతో అతను గాఢనిద్రలోకి జారుకోగానే సాహిల్ కత్తితో హత్య చేశాడు. ఆ తర్వాత శరీరాన్ని 15 భాగాలుగా నరికి ఓ డ్రమ్ములో వేసి.. సిమెంట్‌తో దాన్ని సీల్ చేశారు. సౌరభ్ గురించి చుట్టు-పక్కల వాళ్లు ప్రశ్నిస్తారని.. తన భర్తతో కలిసి టూర్‌కి వెళ్తున్నట్లు- చెప్పి.. ప్రియుడితో కలిసి వెళ్లింది. అయితే ఎన్నిరోజులైన సౌరభ్ ఫోన్ ఎత్తకపోవడంతో కుటు-ంబసభ్యులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ముస్కాన్, సాహిల్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా.. వాళ్లు చేసిన దారుణాన్ని బయటపెట్టారు. పోలీసులు ఆ డ్రమ్‌లోని సిమెంట్‌ను బద్దలుగొట్టి సౌరభ్ శరీర భాగాలను బయటకు తీసి పోస్ట్ మార్టంకు తరలించారు. ముస్కాన్, సాహిల్‌లను కోర్టులో ప్రవేశపెట్టనున్నారు

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 గురువారం 20-3-2025

# ఎన్.హెచ్ నిర్మాణంలో బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలి- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## మంథని డివిజన్ కార్యాలయాల సముదాయ నిర్మాణానికి స్థలం గుర్తించాలి

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి యాప్ లో నమోదు చేయాలి

## మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా క్రైమ్.మిర్రర్. బ్యూరో.మంథని , మార్చి- 19: వరంగల్- మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, అడవి సోమన పల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు, ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జాతీయ రహదారి ప్యాకేజీ 1 లో భాగంగా మంత్రి మండలం పుట్టపాక వరకు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేశామని, రోడ్డు అలైన్మెంట్ లోపల రోడ్డు వేసేందుకు వీలుగా పిచ్చి మొక్కలు తొలగించాలని, బుషెస్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. మంథని డివిజన్ పరిధిలో కార్యాలయాల సముదాయం నిర్మించుకునేందుకు వీలుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపట్టిన రేనోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. పెద్దపల్లి నుంచి మంథని ప్రాంతానికి గైనకాలజిస్ట్ ను కేటాయించడం జరిగిందని, మంథని మాతా శిశు ఆసుపత్రిలో ఈ నెల 22 నుంచి ఈ సేవలు మరింత విస్తృతంగా అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అడవి సోమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జి. మంజులతో ఇంటి నిర్మాణం పై కలెక్టర్ చర్చించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అడవి సోమన్ పల్లి లోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరితగతిన



పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి తెలుగు ,ఆంగ్లం చదవడం రాయడం, కనీస గణిత సామర్థ్యం ఉండేలా ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఇంచార్జి తహసిల్దార్ గిరి, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హెూల్స్ ను వెంటనే సరి చేయాలి....

### అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ

పెద్దపల్లి క్రైమ్ మిర్రర్ బ్యూరో.జిల్లారామగుండం, మార్చి 19 : ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హెూల్స్ ను వెంటనే సరి చేయాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. నగరంలోని 11వ డివిజన్, 33వ డివిజన్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను అదనపు కలెక్టర్ పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హెూల్స్ ను వెంటనే సరి చేయాలని అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గతంలో నిర్మించిన రోడ్డుపై గల మ్యాన్ హెూల్స్ లోపలికి కుగిపోయి పిచ్చి మొక్కలు పెరగకుండా మ్యాన్ హెూల్స్ పై కప్పులను సరిచేయాలని అన్నారు.గోదావరిఖని లోని ప్రశాంత్ నగర్ లోని మల్కాపూర్ చెరువును అదనపు కలెక్టర్ పరిశీలించారు. చెరువుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మల్కాపూర్ చెరువు అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ రామగుండం పోలీస్ కమిషనర్ ను కలిసి ఆస్తి పన్ను వసూలు పై చర్చించారు.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఈఈ రామణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్తగా బాధ్యతలు తీసుకున్న రామగుండం సిపి గారిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాడు ఇవ్వడం జరిగింది

## లింగోజిగూడెం స్మశాన వాటికను పరిరక్షించాలి: గొశిక కరుణాకర్




చౌటుప్పల్, మార్చి 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రజల సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరు బాటలో భాగంగా లింగోజిగూడెం గ్రామంలో స్మశాన వాటిక కు ప్రహరీ గోడను నిర్మించి అంత్యక్రియలు జరపడానికి స్మశాన వాటికను నిర్మించి స్థానాల గదులు, వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని రజక సంఘం జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ అన్నారు. సిపిఎం పోరు బాట లో లింగోజిగూడెం గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గోశిక కరుణాకర్ గ్రామంలోని సమస్యలు తెలుసుకుంటూ.. సర్వే నిర్వహించారు. లింగోజిగూడెం లో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి డ్రైనేజీని నిర్మించాలని, లింగోజిగూడెం లో అర్హులైన ప్రజలకు రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, మున్సిపల్ నాయకులు పర్నే ధర్మారెడ్డి, భావండ్ల పల్లి స్వామి పద్మ, తొర్పునూరి వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత





చౌటుప్పల్, మార్చి 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మండలంలోని కుంట్లగూడెం ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు బిఎస్ఎన్ ఫౌండేషన్ సహకారంతో పరీక్ష ప్యాడ్స్ అందజేసినట్లు సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి జిల్లా అధ్యక్షులు దబ్బుటి శేఖర్ తెలిపారు. విద్యార్థిని , విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ను అందజేసి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా దబ్బుటి శేఖర్ మాట్లాడుతూ.. పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ప్రతి ఒక్క సబ్జెక్టులో కానీ ఏ ఒక్క సబ్జెక్టు లో లైనా 10/10 సాధించిన విద్యార్థిని , విద్యార్థులకు , ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేస్తానని పోటీతత్వం ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ పాలిటెక్నిక్, టీ ఎస్ ఆర్ జె సి ఎంట్రన్స్ టెస్టులు రాసి మంచి ఫలితాలు సాధించి అడ్మిషన్స్ సీటు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వి. ఎలిజబెత్, ఉపాధ్యాయులు ఎం. అశోక్, కె. పురుషోత్తం రెడ్డి, పి. సుజన, ఇ. అరుణాలత, హిందూమతి , తేజస్విని విద్యార్థిని , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాస్‌బుక్కులో పట్టా.. ఆన్‌లైన్‌లో ప్రొహిబిటెడ్..!

**కొత్తగా పాస్‌బుక్కులు వచ్చినా.. ధరణిలో ప్రొహిబిటెడ్ ల్యాండ్‌గా నమోదు**

**ధర్నాలు, ఆందోళనలు చేసినా.. పరిష్కారానికి నోచుకోని ధరణి సమస్యలు**

**సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: కొలను శ్రీనివాస్ రెడ్డి**



చౌటుప్పల్, మార్చి 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, అల్లాపురం గ్రామ రైతులకు జిల్లాలోని సంస్థాన్ నారాయణపురం మండలం, రాచకొండ గ్రామ రెవెన్యూ పరిధిలోని 106 సర్వే నెంబరులో ఉన్న భూములు కొన్ని దశాబ్దాలుగా అవి పట్టా భూములు కానీ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ధరణి పోర్టల్ లో అధికారుల తప్పిదం వలన అట్టి భూములకు కొత్త పాస్ బుక్కులు రాలేదని సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ.. సంస్థాన్ నారాయణపురం మండలం, రాచకొండ గ్రామ రెవెన్యూ పరిధిలోని 106 సర్వే నెంబరులో ఉన్న భూములకు అధికారుల తప్పిదం వలన రైతులకు కొత్త పాస్ బుక్కులు రాకపోవడంతో ధరణికి వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు చేపట్టగా అప్పటి కలెక్టర్ అనితా రామచంద్రన్ సమీక్షించి గ్రామసభలలో రైతులకు కొత్త పట్టా పాస్ బుక్కులు ఇచ్చారని తెలిపారు. రైతులకు కొత్త పాస్ బుక్కులు ఇచ్చినా ధరణిలో మాత్రం ప్రొహిబిటెడ్ ల్యాండ్‌గా చూపిస్తుందన్నారు. రైతులు కాసంత భూమిని విక్రయించి తమ పిల్లల పెళ్ళిలు చేయాలనుకున్న అధికారులు అట్టి భూములు ప్రొహిబిటెడ్ జాబితాలో ఉన్నాయని విక్రయించడానికి కుదరదని చెప్తున్నారని అన్నారు. ప్రొహిబిటెడ్ జాబితాలో ఉండడం వలన రైతులు తమ పిల్లల పెళ్ళిలు కూడా చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలనీ, ప్రొహిబిటెడ్ జాబితాలో ఉన్న 106 సర్వే నెంబరులో గల భూములను ప్రొహిబిటెడ్ లో నుండి తీసివేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయమై ఈ నెల 24 న సంబంధిత ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ లకు మెమోరాండం అందజేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. మెమోరాండం అందజేసినా ప్రొహిబిటెడ్ జాబితాలో ఉన్న రైతుల భూముల సమస్యను పరిష్కరించని యెడల ఈ నెల 28 న పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## నేలపట్ల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత



చౌటుప్పల్, మార్చి 19, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మార్చి 21న పరీక్షలు జరుగుతున్న సందర్భంగా బిఎస్ఎన్ ఫౌండేషన్ సహకారంతో పరీక్ష ప్యాడ్స్ లను విద్యార్థులకు నేలపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం నిర్వహించి తన చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్స్ ను విద్యార్థులకు అందజేసి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా దబ్బుటి శేఖర్ మాట్లాడుతూ.. పరీక్షలు అంటే భయంతో కాదు ఇష్టంతో రాయాలని అన్నారు. పరీక్షలో మంచి ఫలితాలు సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. మీకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పాలిటెక్నిక్ , టి ఎస్ ఆర్ జె సి ఎంట్రెన్స్ టెస్టులు రాసి మంచి ఫలితాలు సాధించి అడ్మిషన్ సీటు సంపాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. గిరిధర్ , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం మండల ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల నూతన కమిటి ఎన్నిక

**ఏకగ్రీవంగా ఎన్నికైన కట్టేకొమ్ముల జగన్ రెడ్డి,పుంజల హేమంత్ గౌడ్**

**అధ్యక్షులుగ జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హేమంత్ గౌడ్**

**జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తాం:జగన్ రెడ్డి, హేమంత్ గౌడ్**





మహేశ్వరం ప్రతినిది (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలో ఉన్న మండల జర్నలిస్టులు మహేశ్వరం జర్నలిస్టుల మండల కమిటీని ఏర్పాటు చేసారు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మహేశ్వరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా కట్టే కొమ్ముల జగన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హేమంత్ గౌడ్ ను. ఎన్నుకున్నారు. మహేశ్వరం సీనియర్ జర్నలిస్టులు ఒత్తుల రఘుపతి, దోమ యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రఘుపతి,యాదగిరి రెడ్డి మహేశ్వరం జర్నలిస్టులు అందరికీ పలు సూచనలు చేశారు. సీనియర్ జర్నలిస్టుల సలహా తీసుకుంటూ విలువలతో కూడిన జర్నలిజానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజాసమస్యలను వెలుగులోకి తేవాలని సూచించారు.త్వరలో మహేశ్వరం ప్రెస్ క్లబ్ పూర్తి కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. జగన్ రెడ్డి, హేమంత్ మాట్లాడుతూ మహేశ్వరం జర్నలిజం సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి తమ కృషి నిరంతరం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర జ్యోతి వేముల కృష్ణ, క్రైమ్ మిర్రర్ దినపత్రిక జర్నలిస్ట్ వెంకటేష్,సాక్షి రాజ్ కుమార్,మన తెలంగాణ మూడావత్ కబీర్, సూర్య పాల జనార్దన్, ప్రజా తంత్ర గాజుల నర్సింహా రావు ,ప్రజా కలం తడక నర్సింహా, టి న్యూస్ శ్రీను, హెచ్ఎంటీవీ సాయి ,సామాజిక తెలంగాణ బంటు వెంకటేష్ , మన తెలంగాణా సుదీర్ కుమార్,ఐ డి టీవీ రాజేశ్వరి, మహా టీవీ పి నర్సింహా సివిఆర్ భీమ్లా నాయక్ , దిశ ప్రశాంత్,సాక్షి అబిలాష్, నగర నిజం ఒత్తుల భాస్కర్, ఆదాబ్ హైదరాబాద్ ప్రభాకర్, ఏ బి ఎన్ సంతోష్, నవ తెలంగాణ శేఖర్, ఎన్ టీవీ కేదార్,అక్షర విజేత చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.